# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

10.5.2026 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 282 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




## అమెరికా- ఇరాన్ మధ్య మరోసారి చర్చలు

- రంగంలోకి 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్ ప్లస్'
- యూఎన్ చీఫ్‌కు ఇరాన్ లేఖ
- ఉల్లంఘనలపై సయీద్ హెచ్చరిక!

4

## విజయ్‌కు లైన్ క్లియర్

మద్దతు లేఖ అందజేసిన వీసీకే



4

# 11 నుండి విద్యా వారోత్సవాలు



- 'ప్రజా పాలన'లో భాగంగా ప్రభుత్వం నిర్ణయం
- ఎల్బీ స్టేడియంలో భారీ ప్రారంభోత్సవం
- జిల్లా కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి విద్యాశాఖ వారోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అధికారులను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై శనివారం ఆయన సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 11న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

2

## బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం



వివరాలు 4వ పేజీలో

## కరీంనగర్ బంద్ సంపూర్ణం

- బీఆర్ఎస్ పిలుపునకు వ్యాపారుల స్వచ్ఛంద మద్దతు
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అరెస్ట్



2




## కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసే యత్నం

- అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీ లేదు
- కేసీఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం
- బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు.

2

# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్



మూడు అంచెల రవాణా వ్యవస్థ..

మల్టీ లెవల్ పార్కింగ్

### పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

### రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్

### పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, మే 9:** ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల

మిగతా 2 లో

# నేడు నగరానికి నమో

### ప్రధాని హైదరాబాద్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

### పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ

### సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు.. మూడంచెల భద్రత






భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు.. ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఆదివారం మధ్యాహ్నం 2:50 గంటలకు ప్రత్యేక విమానంలో మోదీ బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు.

2

# సంజయ్‌కు సన్‌స్ట్రోక్!

కేంద్ర మంత్రి కుమారుడిపై పోక్సో కేసు

వివరాలు 2వ పేజీలో

- సాయి భగీరథ్‌పై బాలికపై లైంగిక దాడి ఆరోపణలు
- పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- రాష్ట్ర రాజకీయాల్లో దుమారం
- మోదీ పర్యటన వేళ కేంద్ర మంత్రికి కొత్త చిక్కులు
- 5 కోట్లు డిమాండ్ చేశారంటూ కరీంనగర్‌లో భగీరథ్ కంప్లైంట్
- గతంలోనూ ర్యాగింగ్ కేసు.. ఇప్పుడు పోక్సో..
- సోషల్ మీడియాలో పదవికి రాజీనామా డిమాండ్



## బెంగాల్ సీఎంగా సువేందు

- ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ఆర్ఎన్ రవి
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సీఎంలు హాజరు

వివరాలు 4వ పేజీలో



# భూముల ధరల పెంపు నిర్ణయం

## రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్

**హైదరాబాద్, మే 9:** భూముల ధరల సవరణ నిర్ణయంతో తెలంగాణలో రిజిస్ట్రేషన్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. స్థిరాస్తుల మార్కెట్ విలువ పెంచేందుకు కసరత్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విలువలు పెరగకముందే రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ప్రజలు చొరవ చూపుతున్నారు. ఈ నెల 12 నుంచి 15 వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అదనంగా పని చేయనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పనివేళలుగా ప్రభుత్వం నిర్ణయించింది. రిజిస్ట్రేషన్లకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీ నగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్వో, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ కార్యాలయాల్లో అదనపు పనివేళలు ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. అవసరమైతే మరింత సమయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది. స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించింది.

# లేగదూడను రక్షించబోయి..

## బావిలో పడిప్రాణాలు కోల్పోయిన తండ్రీ కొడుకులు




**ములుగు, మే 9 :** ప్రమాదవశాత్తు బావిలో పడ్డ లేగదూడను రక్షించే క్రమంలో తండ్రీ కొడుకులిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. తండ్రీకొడుకులైన రస్పుత్ రాజు, పవన్‌లు కర్లపల్లి గ్రామంలోని సుమారు 35 అడుగుల లోతైన బావిలో లేగదూడ పడిపోవడంతో దానిని కాపాడేందుకు ఆ బావిలోకి దిగారు. అయితే ఇద్దరూ ఒకే తాడుతో బావిలోకి దిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తాడు ఒక్కసారిగా తెగిపోవడంతో ఇద్దరు బావిలో పడిపోయి నీటిలో చిక్కుకున్నారు. గోవిందరావుపేట సీఐ దయాకర్, ఎస్సై తాజుద్దీనులు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన రస్పుత్ రాజు మృతదేహాన్ని బయటకు తీశారు. పవన్ మృతదేహం కోసం గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు కొనసాగిస్తున్నారు. తండ్రీకొడుకులు గొప్ప మనసుతో ఓ మూగజీవిని రక్షించాలనుకుని ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### అమెరికాలో స్విమ్మింగ్ పూల్‌లో మునిగి

# హైదరాబాద్ యువతి మృతి

## కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు





**హైదరాబాద్, మే 9:** అమెరికాలో స్విమ్మింగ్ పూల్‌లో మునిగి ఓ తెలుగు యువతి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదం రేపింది. వర్జీనియాలో నివాసముంటున్న వీణ అనే యువతి మరణంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రెండు రోజుల క్రితం ఓ ఫంక్షన్‌లో పాల్గొనేందుకు ఫ్లోరిడా వెళ్లిన ఆమె.. అక్కడే స్విమ్మింగ్ పూల్ వద్ద జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వీణ తల్లిదండ్రులు దేవేందర్ రెడ్డి-సునీత ఎల్‌బినగర్ నియోజకవర్గ పరిధి లింగోజిగూడ డివిజన్‌లో నివాసం ఉంటున్నారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ కుమార్తె మరణ వార్తతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషాదం గురించి తెలుసుకున్న ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నేరుగా వీణ తల్లిదండ్రులు ఉంటున్న నివాసానికి వెళ్లారు. వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీణ భౌతిక కాయాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకొచ్చేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.

# కారులో గ్యాస్ నింపుతుండగా మంటలు

## పేలుడు ధాటికి రెండుకార్లు, టూవీలర్ దగ్ధం

**కామారెడ్డి, మే 9:** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో ఓ కారులో గ్యాస్ నింపుతుండగా ఒక్కసారిగా ట్యాంకు పేలింది. ఈ ప్రమాదంలో కారు పక్కన పార్కింగ్ చేసి ఉన్న మరో రెండు కార్లు, ద్విచక్రవాహనం దగ్ధమయ్యాయి. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు.

# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని




సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

# కరీంనగర్ బంద్ సంపూర్ణం

- బీఆర్ఎస్ పిలుపునకు వ్యాపారుల స్వచ్ఛంద మద్దతు
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అరెస్ట్

**కరీంనగర్, మే 9:** ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై బీజేపీ శ్రేణుల దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ ఇచ్చిన బంద్ పిలుపు కరీంనగర్ నగరంలో విజయవంతంగా కొనసాగుతోంది. నగరంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపి షాపులు మూసివేశారు. బంద్ నేపథ్యంలో రోడ్లపైకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేసి టీటీసీకి తరలించారు. శనివారం ఉదయం నుంచే గంగుల కమలాకర్ ఇంటి వద్ద మోహరించిన పోలీసులు ఆయనను అరెస్టు చేసి ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ మేయర్ రవీందర్ సింగ్, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు గంగాధర మండలం బూరుగుపల్లి నుంచి బంద్‌లో పాల్గొనేందుకు బయలుదేరిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. ఆయనను అదుపులోకి తీసుకుని బూరుగుపల్లిలోని నివాసానికి తరలించి హౌస్ అరెస్టు చేశారు. ప్రస్తుతం కరీంనగర్ లో బంద్ ప్రశాంతంగా సాగుతోంది. నగరంలోని అనేక ప్రాంతాల్లో వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. పోలీసులు నిరసనకారులు రోడ్లపైకి రాకుండా ఎక్కడికక్కడే అరెస్టులు కొనసాగిస్తున్నారు.






# భాగ్యనగరానికి ప్రధాని మోదీ రాక

## పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ

### సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు.. మూడంచెల భద్రత

**హైదరాబాద్, మే 9:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు.. ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఆదివారం మధ్యాహ్నం 2:50 గంటలకు ప్రత్యేక విమానంలో మోదీ బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడం చెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు ప్రత్యేక రక్షణ బృందాలు.. స్నైపర్లు.. మఫ్టీ పోలీసులు.. క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన.. బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ ఆంక్షలు అమ లులో ఉంటాయి. ముఖ్యంగా బేగంపేట విమానాశ్రయం నుండి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటు సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రిస్తారు.

# సంజయ్‌కు సన్‌స్ట్రోక్!

- సాయి భగీరథ్‌పై బాలికపై లైంగిక దాడి ఆరోపణలు
- పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- రాష్ట్ర రాజకీయాల్లో దుమారం
- మోదీ పర్యటన వేళ కేంద్ర మంత్రికి కొత్త చిక్కులు
- 5 కోట్లు డిమాండ్ చేశారంటూ కరీంనగర్‌లో భగీరథ్ కంప్లైంట్
- గతంలోనూ ర్యాగింగ్ కేసు.. ఇప్పుడు పోక్సో..
- సోషల్ మీడియాలో పదవికి రాజీనామా డిమాండ్

**హైదరాబాద్, మే 9:** నేడు ప్రధాన రాష్ట్ర పర్యట వేళ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కు కొడుకుతో తలనొప్పి మొదలయింది. తన కుమారుడు బండి సాయి భగీరథ్ చుట్టూ రాజకీయ సెగలు ముసురుకుంటున్నాయి. మైనర్ బాలికను లైంగికంగా వేధించాడన్న ఆరోపణలతో ఆయనపై హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదవ్వడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. గతంలో యూనివర్సిటీలో తోటి విద్యార్థిపై దాడి చేసిన కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్, ఇప్పుడు అంతకంటే తీవ్రమైన లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కోవడం గమనార్హం. ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనకు వస్తున్న సమయంలో ఈ ఉదంతం వెలుగులోకి రావడం బీజేపీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

### పేట్ బషీరాబాద్‌లో నమోదైన పోక్సో కేసు

బాధితురాలి తల్లిదండ్రులు మేడ్చల్ జిల్లాలోని పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించి సంచలన ఆరోపణలు చేశారు. తమ మైనర్ కూతురిని (17 ఏళ్లు) మొయినాబాద్‌లోని ఒక ఫామ్ హౌస్‌కు మరియు మరో రెండు ప్రాంతాలకు తీసుకెళ్లి, అక్కడ ఆమెకు మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడ్డాడని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వేధింపుల కారణంగా తమ కుమార్తె తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి కూడా పాల్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు మొదట కేసు నమోదులో తాత్సారం చేసినా, బాధితులు కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించడంతో బీఎన్ఎస్ 74, 75 సెక్షన్లతో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11, 12 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.



### హనీట్రాప్ అంటూ భగీరథ్ ఎదురు దాడి

అయితే, తనపై వచ్చిన ఆరోపణలను సాయి భగీరథ్ పూర్తిగా ఖండించారు. పేట్ బషీరాబాద్‌లో కేసు నమోదు కావడానికి ముందే ఆయన కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో తనపై హనీట్రాప్ కుట్ర జరుగుతోందని ఫిర్యాదు చేశారు. ఆ అమ్మాయి తనకు ఒక కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమైందని, తామిద్దరం కలిసి విజయవాడ, అరుణాచలం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలకు వెళ్లామని ఆయన పేర్కొన్నారు. కొంతకాలం తర్వాత ఆ అమ్మాయిని వివాహం చేసుకోవాలని ఆమె తల్లిదండ్రులు తనపై ఒత్తిడి తెచ్చారని, అందుకు నిరాకరించడంతో రూ. 5 కోట్లు డిమాండ్ చేస్తూ బ్లాక్ మెయిల్ చేశారని భగీరథ్ ఫిర్యాదులో తెలిపారు. గతంలో భయపడి ఆ అమ్మాయి తండ్రికి రూ. 50 వేలు చెల్లించానని, కానీ ఇప్పుడు భారీ మొత్తం కోసం తనపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆయన వాదించారు.

### నేడు ప్రధాని మోడీ పర్యటన వేళ..

ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న తరుణంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కావడం రాజకీయంగా తీవ్ర కలకలం రేపుతోంది. మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలతో పాటు, ఈ వ్యవహారంలో హనీట్రాప్, రూ. 5 కోట్ల బ్లాక్‌మెయిల్ కోణాలు వెలుగులోకి రావడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలోనూ సాయి భగీరథ్ ర్యాగింగ్ కేసుల్లో చిక్కుకోవడం, ఇప్పుడు ఏకంగా పోక్సో వంటి తీవ్రమైన కేసు నమోదు కావడంతో ప్రధాని పర్యటన వేళ బండి సంజయ్‌కు ఇది పెద్ద తలనొప్పిగా మారింది.

### పరువు పోతుందనే ఆందోళనలో బండి

ఈ ఉదంతం ఇప్పటికే ఢిల్లీలోని బీజేపీ అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కీలక బాధ్యతల్లో ఉన్న బండి సంజయ్, తన సొంత కుమారుడిపైనే ఇటువంటి నేరారోపణలు రావడంతో అధిష్టానం పెద్దల వద్ద పరువు పోతుందనే ఆందోళనలో ఉన్నట్లు సమాచారం. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే ఈ పరిణామాలపై కేంద్ర పెద్దలు సీరియస్‌గా ఉన్నారని, దీనిపై పూర్తి స్థాయి నివేదికను కోరినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### కేంద్ర మంత్రి పదవికి రాజీనామా డిమాండ్

ఈ ఉదంతం రాజకీయంగా పెద్ద దుమారం రేపుతోంది.



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉంటూ శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సిన బండి సంజయ్, నేరచరిత్ర కలిగిన తన కుమారుడిని ఇంట్లో పెట్టుకోవడం ఏంటని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. సోషల్ మీడియాలో బండి సంజయ్‌ను తక్షణమే పదవి నుండి తప్పించాలనే డిమాండ్ ఊపందుకుంది. గతంలో ర్యాగింగ్ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి కేంద్ర మంత్రి హోదాలో ఉన్న తండ్రి అండగా నిలుస్తున్నారని, ఇప్పుడు కూడా బాధితులపైనే ఎదురు కేసులు పెట్టించడం ద్వారా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పోలీసుల విచారణలో కీలక అంశాలు

ప్రస్తుతం ఈ కేసులో పోలీసులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. బాధితురాలి వాంగ్మూలాన్ని రికార్డ్ చేయడంతో పాటు, ఘటనా స్థలాల్లో లభించే ఆధారాలు, కాల్ డేటా మరియు ఇతర డిజిటల్ ఆధారాలను సేకరిస్తున్నారు. మరోవైపు కరీంనగర్ పోలీసులు భగీరథ్ ఫిర్యాదు మేరకు ఆ యువతి మరియు ఆమె తల్లిదండ్రులపై బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రెండు వైపులా భిన్నమైన వాదనలు వినిపిస్తుండటంతో, అసలు ఇది పథకం ప్రకారం జరిగిన 'హనీట్రాప్' లేక ఒక మైనర్ బాలికపై జరిగిన దారుణమా? అనేది విచారణలో తేలాల్సి ఉంది.



# అక్రమ కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటా

## సంగారెడ్డి జైలునుంచి క్రిశాంక్ విడుదల

**సంగారెడ్డి, మే 9:** కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుంచి క్రిశాంక్ విడుదలయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ఏటీఎం కాద్ద కాల్పులు జరిపి దొంగలు పారిపోయారని, కరీంనగర్ జ్యువెలరీ షాపులో దొంగలు కాల్పులు జరిపి నగలు ఎత్తుకెళ్లారని అన్నారు. సీపీ సుమతికి అర్ధరాత్రి రక్షణ లేకుండా పోయిందని క్రిశాంక్ అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్‌లోనే రక్షణ లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై కాకుండా శాంతి భద్రతలపై దృష్టి సారించాలని హితవుపలికారు. మీడియా వాళ్లతో కూడా మాట్లాడితే ఎందుకు మాట్లాడావని అడుగుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ ఫోన్లు ట్యాపింగ్, వ్యై÷ హ్యాకింగ్ చేస్తుందన్న అనుమానం కలుగుతోందని క్రిశాంక్ పేర్కొన్నారు.

# తుమ్మడిహట్టిపై ప్రధానిని ఒప్పించండి

## కాంగ్రెస్ ప్రభుత్వానికి జీవన్ రెడ్డి సవాల్



**జగిత్యాల, మే 9:** తుమ్మడిహట్టి బ్యారేజీ పూర్తి చేసి ప్రాణహిత జలాలను ఎల్లంపల్లికి మళ్లించాకే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడగాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి పేర్కొన్నారు. తుమ్మడిహట్టి పేరుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. రెండున్నరేళ్లయినా తట్టెడు మట్టి కూడా ఎత్తకేండా ఇప్పుడు హడావిడి చేస్తున్నారని ఆరోపిం చారు. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వరి, మక్కల కొనుగోళ్లు, తరలింపులో జాప్యంపై మండిపడ్డారు. ప్రధాన మంత్రి మోదీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిది 'బడే బాయ్ చోటే బాయ్' బంధమని, హైదరాబాద్‌కు రానున్న ప్రధానికి తుమ్మిడిహట్టిపై విన్నవించి అంగీకారం తీసుకువస్తే పాలాభిషేకం చేస్తామన్నారు. పగుళ్లు వచ్చిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు కాంట్రాక్టర్ మరమ్మతులు చేస్తానన్నా ప్రభుత్వం ఎందుకు అంగీకరించడం లేదని ప్రశ్నించారు.

# రాష్ట్రంలో కుప్పకూలిన శాంతిభద్రతలు

## కేంద్ర మంత్రి కుమారుడిని రక్షించేందుకు ప్రభుత్వం తంటాలు..

## సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ : ఆర్ఎస్ ప్రవీణ్

**హైదరాబాద్, మే 9 :** రాష్ట్రంలో గత 15 రోజులుగా శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పోలీస్ శాఖ కేవలం తూతూమంత్రంగా పనిచేస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న హత్యలు, దోపిడీలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్‌లో మాజీ ఐపీఎస్ అధికారి భార్యను హత్య చేసిన నిందితులను ఇప్పటికీ పట్టుకోలేదని, కరీంనగర్‌లో పట్టపగలే బంగారు దుకాణంలో చోరీ జరిగినా పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. చివరకు మాల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌కే రక్షణ లేని పరిస్థితి నెలకొందని, 40 మంది ఆకతాయిలు ఆమెను వేధించడం రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులకు అద్దం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై వచ్చిన అత్యాచార ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం, పోలీసుల తీరును ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బాలిక తల్లి 8గంటల పాటు వేచి ఉన్నా పోలీసులు వెంటనే స్పందించలేదని, నిందితుడిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సంజయ్ ఒత్తిడి మేరకే బాధితురాలి కుటుంబంపై నిర్మల్‌లో ఎదురు కేసులు పెట్టించారని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డిల మధ్య అవినాభావ సంబంధం ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బండి సాయి భగీరథ్‌పై గతంలో మహేంద్ర యూనివర్సిటీలో యాంటి ర్యాగింగ్ కేసులు ఉన్నాయని గుర్తు చేస్తూ, అతనిపై వెంటనే పీడీ యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబాన్ని బీజేపీ సోషల్ మీడియా వింగ్ 'హనీ ట్రాప్' పేరుతో దుష్ప్రచారం చేస్తూ వేధిస్తోందని, నిందితుడు జేమ్స్ బాండ్ కాదని, అతనొక నేరస్తుడని మండిపడ్డారు. ఈ కేసులో సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉన్నందున సీబీఐ విచారణ జరిపించాలని, అలాగే బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని కోరారు. బాధితురాలి తల్లిదండ్రులకు ప్రాణహాని ఉందని, ప్రధాని మోదీ ఈ విషయంలో తక్షణమే స్పందించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసే యత్నం

- అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీ లేదు
- కేసీఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం
- బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట, మే 9 :** కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024-25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ.50కోట్లు అని అన్నారు. తిప్పి తిప్పి రూ.84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతందా అని ప్రశ్నించారు. నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బ్జడెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ.11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనులకు అయిన ఖర్చు రూ.3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

- సీఎం చేతిలో హోంశాఖ ఉన్నా సమీక్షలు లేవు
- భగీరథ్ కేసులో చట్టం తన పని తాను చేయాలి
- మాజీ మంత్రి సబిత డిమాండ్

**హైదరాబాద్, మే 9:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనట్లు వార్తలు వచ్చిన విషయంపై మాజీహోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. 17సంవత్సరాల బాలికకు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఆల్కహాల్ తాగించి అత్యాచారం చేయించడంతో పేట్‌బషీరాబాద్‌లో కేసు నమోదైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు తెలంగాణ పోలీస్ అంటే దేశంలో మొదటి స్థానంలో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాంటి పోలీసులు ఈ రోజు దేశంలోనే వెనకడుగు వేస్తున్న రాష్ట్రంలో తెలంగాన ఉందంటే బాధ అనిపిస్తుంది. ఆందోళన కూడా కనిపిస్తుంది.. ప్రభుత్వాలు మారుతుంటాయి. దాంతోపాటు ప్రాధాన్యాతలు కూడా మారుతాయి. కానీ ప్రాథమిక బాధ్యత అయిన శాంతిభద్రతలు విస్మరిస్తే రాష్ట్రమే అధోగతి పాలవుతుందని అనడానికి ఈ రెండున్నర సంవత్సరాలు ఉదాహరణన్నారు.. మన రాష్ట్రంలో శాంతి



భద్రతలు అనగానే రాజకీయ వేధింపులు, ప్రతిపక్షంలో ఉన్నవారిని ట్రాప్ చేయడం తప్పితే ఏం జరగుతుంది రాష్ట్రంలో అనేదానిపై రివ్యూ చేసుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. తెలంగాణ సాధించుకున్నమంటే ఏదో భౌగోళికంగా సాధించుకున్నది కాదు. ప్రశాంతమైన వాతావరణం ఉండాలి.. పెట్టుబడులు వెల్లువలా రావాలి. ఈ రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ ఉపాధి దొరకాలినే ఆలోచనతో ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నం అని అన్నారు. ఈుష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వానికి ఉందని విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా హోంమంత్రి దగ్గరకు పరిగెత్తేవాళ్లు. రాష్ట్రంలో హోంమంత్రి లేరు. ఎందుకంటే ముఖ్యమంత్రే హోం మంత్రి. కానీ ఒక్కోసారి ఆ బాధ్యతను విస్మరించాలరేమో అనిపిస్తుంటుంది. ఎప్పుడు వెళ్లినా ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంట్రల్‌లో సమీక్ష చేస్తున్నారని ఎప్పుడూ వింటుంటాం. ఏం సమీక్ష చేస్తున్నారని.. అనుకుంటే ఒక హోంశాఖ తప్ప మిగితా అన్ని సమీక్షలు జరుగుతంటాయి. కానీ కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని హోంశాఖను సమీక్షించాలన్న ఆలోచన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదని చెప్పుకోవాల్సి రావడం బాధాకరమైన విషయమన్నారు. కేంద్రమంత్రి కొడుకా.. వేరే వ్యక్తి కొడుకా అని కాదు.. తప్పు చేసినప్పుడు సామాన్యుడికి ఏ చట్టం ఉంటుందో ఆయనకు కూడా అదేచట్టం ఉండాలే. ఎవరైతే కంప్లెయింట్ ఇచ్చారో దాన్ని రిసీవ్ చేసుకోవాలె. కచ్చితంగా పోక్సో కేసు పెట్టాల్సిందే. ఎందుకంటే రిపోర్ట్ తీసుకుంటే ఆ అమ్మాయి 17 ఏండ్లు అని విన్నా. కాబట్టి పెట్టాల్సిందే. కేసు రిజిస్టర్ చేయాల్సిందే. చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందని సబిత అన్నారు.

# నల్గొండలో 104 కేజీల గంజాయి పట్టివేత

## అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్ - లారీ, ఫోన్లు స్వాధీనం

## ముగ్గురు స్థానిక విక్రేతలు కూడా కటకటాల్లోకి..

## ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడి




**నల్గొండ, మే 9:** జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. శనివారం నిర్వహించిన వేర్వేరు దాడుల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకుని, అంతర్రాష్ట్ర నేరగాళ్లతో పాటు స్థానిక విక్రేతలను అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. విజయవాడ నుండి హైదరాబాద్‌కు లారీలో భారీగా గంజాయి తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో కేతేపల్లి ఎస్సై సతీష్ తన సిబ్బంది మరియు క్లూస్ టీమ్‌తో కలిసి కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన అశోక్ లేలాండ్ లారీని ఆపగా, అందులోని ఇద్దరు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకుని లారీని సోదా చేయగా, 104.5 కేజీల గంజాయి బయటపడింది. నిందితులను జమ్మూ కాశ్మీర్‌కు చెందిన పరంవీర్ సింగ్, మహారాష్ట్రకు చెందిన షా ఆలం పరవేజ్ ఆలం అన్సారీగా గుర్తించారు. వీరి వద్ద నుండి లారీతో పాటు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు ప్రధాన నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని ఎస్పీ తెలిపారు. మరో ఘటనలో, నల్గొండ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గంజాయి విక్రయిస్తున్న ముఠాను టూటౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వై. సైదులు తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, రెండు బైకులపై అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 300 గ్రాముల గంజాయి, రెండు బైకులు, రెండు ఫోన్లు లభించాయి. నిందితులను మహమ్మద్ అబ్దుల్ నయీమ్ అలియాస్ ముజీబ్, మహమ్మద్ సోహైల్, షేక్ లతీఫ్‌గా గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, రవీంద్రనగర్‌కు చెందిన రౌడీషీటర్ బంటు కార్తీక్ పరారీలో ఉన్నట్లు డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. కార్తీక్ ఇతర ప్రాంతాల నుండి గంజాయి తెచ్చి వీరికి సరఫరా చేస్తున్నాడని, నిందితులు దానిని చిన్న ప్యాకెట్లుగా చేసి ఒక్కొక్కటి రూ. 500కు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. నిందితుల్లో ఒకరైన అబ్దుల్ నయీమ్‌పై గతంలో హైదరాబాద్‌లోని మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో ఆర్మ్స్ యాక్ట్ కింద కేసు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.

# క్లాస్‌లో డెమో ఇస్తూ కుప్పకూలిన టీచర్

## గుండెపోటుతో మృతి

**ఖమ్మం, మే 9:** జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. క్లాస్ రూమ్‌లో డెమో ఇస్తూ గుండెపోటుతో కుప్పకూలాడు ఓ ఉపాధ్యాయుడు. శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా మధిరలో చోటు చేసుకుంది ఈ విషాద ఘటన. జిల్లాలోని మధిర పట్టణం రెండోవార్డు ఎంఎ÷-లాయిస్ కాలనీకి చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు గారపాటి జయరాజ్ ఖమ్మంలోని మమతా రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ లో వర్క్ షాప్ కి హాజరయ్యాడు. వర్క్ షాప్ లో భాగంగా క్లాస్ రూమ్ లో డెమో ఇస్తుండగా గుండెపోటుతో కుప్పకూలాడు జయరాజ్. డెమో ఇస్తున్న జయరాజ్ ఒక్కసారిగా కుప్పకూలడంతో అతనిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు సహ ఉపాధ్యాయులు. అయితే.. అప్పటికే జయరాజ్ మరణించినట్లు తెలిపారు డాక్టర్లు. జయరాజ్ డెమో ఇస్తూ కుప్పకూలిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. జయరాజ్ మరణంతో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. అప్పటిదాకా హుషారుగా పాఠం చెబుతున్న జయరాజ్ ఒక్కసారిగా కుప్పకూలడం జీర్ణించుకోలేక పోతున్నామని అంటున్నారు తోటి ఉపాధ్యాయులు. ఈ ఘటనతో మధిర పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.







సంపాదకీయం

# తమిళనాట భేతాళ ప్రశ్నలు?

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయేడాలి.



# బెంగాల్ సీఎంగా సువేందు అధికారి

- ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం
- ప్రమాణం చేయించి గవర్నర్ఆర్ఎన్ రవి
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సీఎంలు హాజరు





**కోల్‌కతా, మే 9:** పశ్చిమ బెంగాల్‌లో మొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహుతుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు. గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

## బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

అశేషంగా హాజరైన ప్రజలకు అభివాదం



**కోల్‌కతా, మే 9:** పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రజలకు సాష్టాంగ వందనం చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను చూసిన ప్రధాని మోదీ ముందుగా చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం మోకాళ్లపై కూర్చుని, చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. తమకు మద్దతుగా నిలిచిన ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విధంగా తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. దాదాపు పదిహేనేళ్లు పశ్చిమ బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్న సువేందు అధికారి, ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. బెంగాల్‌లో బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించి ఏకంగా ముఖ్యమంత్రి అయిపోయారు.

## ఇస్లామాబాద్ వేదికగా అమెరికా- ఇరాన్ మధ్య మరోసారి చర్చలు

- రంగంలోకి 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్ ప్లస్'
- యూఎన్ చీఫ్‌కు ఇరాన్ లేఖ
- ఉల్లంఘనలపై అమీర్ సయీద్ హెచ్చరిక!



**ఇస్లామాబాద్ / వాషింగ్టన్:** పశ్చిమాసియాలో సంఘర్షణను ముగించడమే లక్ష్యంగా కీలక ముందడుగు పడింది. ఓ ఒప్పందానికి సంబంధించి అమెరికా– ఇరాన్ మరోసారి చర్చలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ కు ఇరుదేశాల ప్రతినిధులు వచ్చేవారం రానున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. సంఘర్షణకు ముగింపు పలకడమే లక్ష్యంగా.. 14 పాయింట్ల అవగాహన ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేసే అవకాశం ఉందని ఆ కథనాలు వెల్లడించాయి. ఇందులో ఇరాన్ అణు కార్యక్రమం, దానివద్ద ఉన్న యురేనియం నిల్వల బదిలీ, హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలను తగ్గించడం వంటి కీలక విషయాలు ఉన్నాయి. తమపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని టెహ్రాన్ ముందునుంచీ డిమాండ్ చేస్తూ వస్తోంది. ఈ చర్చలకు ఇవే అడ్డంకిగా మారాయి. కాగా.. చర్చలు సానుకూలంగా సాగితే ఇరుదేశాల మధ్య కొనసాగుతోన్న కాల్పుల విరమణ ఒప్పందం మరికొంతకాలం పొడిగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇక, పశ్చిమాసియా సంఘర్షణ ముగించేందుకు తాము పంపిన ప్రతిపాదనలపై ఇరాన్ నుంచి నేడు స్పందన వచ్చే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఇరాన్ ఉద్దేశపూర్వకంగానే ఈ విషయాన్ని సాగదీస్తుందా అని విలేకరులు అడగ్గా.. త్వరలోనే మనకు దీని గురించి తెలుస్తుందన్నారు. హర్మూజ్‌లో చిక్కుకుపోయిన నౌకలను సురక్షితంగా బయటకు తెచ్చేందుకు చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను తిరిగి పునరుద్ధరించే విషయాన్ని తమ యంత్రాంగం పరిశీలిస్తుందని ట్రంప్ అన్నారు. ఇరాన్ త్వరగా ఒప్పందంపై సంతకం చేయకపోతే.. ఈ కార్యక్రమాన్ని 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్ ప్లస్'గా నిర్వహిస్తామన్నారు. నౌకలను సురక్షితంగా బయటకు తీసుకురావడంతో పాటు మరికొన్ని చర్యలను కూడా చేపడతామన్నారు.

### అలా అయితే.. విపత్కర పరిణామాలు తప్పవు: ఇరాన్ హెచ్చరిక

అమెరికాకు ఇరాన్ గట్టి హెచ్చరికలు చేసింది. ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్‌కు యూఎన్‌లోని ఇరాన్ శాశ్వత ప్రతినిధి అమీర్ సయీద్ ఇరవానీ ఓ లేఖ రాశారు. ఇందులో హర్మూజ్ జలసంధిలో సైనిక చర్యలకు దిగి యూఎస్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఆరోపించారు. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్‌లలో యూఎస్ తన సైనిక కార్యకలాపాలు కొనసాగిస్తే.. విపత్కర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



## విజయ్‌కు లైన్ క్లియర్

మద్దతు లేఖ అందజేసిన వీసీకే

**చెన్నై:** విజయ్ టీవీకే ఎట్టకేలకు ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ సాధించింది. టీవీకేకు బేషరతుగా తమ మద్దతును వీసీకే అధ్యక్షుడు తొల్ తురుమావళవన్ అధికారికంగా ప్రకటించారు. మద్దతు లేఖను స్వయంగా టీవీకేకు అందజేశారు. దీంతో తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటు కోసం అవసరమైన 118 మంది సభ్యుల సంఖ్యాబలం టీవీకేకు చేకూరింది. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో టీవీకే బలం 116కు చేరుకోవడం, మరో ఇద్దరు ఎమ్మెల్యేల బలం అవసరం కావడంతో శుక్రవారం రాత్రి నుంచి ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. దీనికి ముందు పూర్తి సంఖ్యా బలంతో తమ వద్దకు రావాలని గవర్నర్ ఆర్లేకర్ స్పష్టం చేయడంతో మూడు సార్లు గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు నిరాశ ఎదురైంది. సంఖ్యాబలం నిరూపించుకోవడానికి ఈనెల 10 తేదీ గడువు కావడంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో వీసీకే మద్దతు అనివార్యమైంది. ఎట్టకేలకు బేషరుతుగా టీవీకేకు మద్దతిస్తున్నట్టు వీసీకే ప్రకటించడంతో విజయ్ పార్టీ సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది.

### గవర్నర్‌ను కలవనున్న విజయ్

వీసీకే మద్దుతుతో మ్యాజిక్ ఫిగర్ సాధించిన విజయ్ నేరుగా గవర్నర్‌ను మరోసారి కలవనున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరుతారు. గవర్నర్ నుంచి ఆహ్వానం అందగానే ఏమాత్రం జాప్యం లేకుండా ప్రమాణస్వీకారం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## మాజీ సీఎంగా పేరు మార్చుకున్న దీదీ

ఎక్స్ బయోను అప్‌డేట్ చేసిన మమత



**కోల్‌కతా, మే 9:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమతా బెనర్జీ.. ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో భాజపా సర్కారు కొలువుదీరిన నేపథ్యంలో.. ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమత ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఆ తర్వాత మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్ఎన్ రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. నేడు రాష్ట్ర సీఎంగా భాజపా (నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని మార్చుకున్నారు. అంతకుముందు 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి'

## లైన్మెన్ రమేష్‌బాబును సస్పెండ్ చేయాలి

రైతు సంఘం డిమాండ్




**నేటి సాక్షి న్యూస్ :** విద్యుత్ బిల్లుల వసూళ్ల పేరుతో ప్రజలను వేధిస్తున్న లైన్మెన్ రమేష్‌బాబుపై తక్షణ చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దకడబూరు బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆందోళనలో రైతులు, సీపీఐ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని విద్యుత్ శాఖ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, ఏఐకేఎస్ నాయకుడు ఆంజనేయ మాట్లాడుతూ.. గ్రామాల్లో కరెంట్ సమస్యలు వచ్చినప్పుడు ఫోన్ చేసినా స్పందించకుండా, బిల్లుల వసూళ్ల విషయంలో మాత్రం ప్రజల ఇళ్లకు వెళ్లి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. "బిల్లు కడతావా.. కరెంట్ కట్ చేయాలా" అంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.రాత్రివేళల్లో విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు ప్రజలు ఎన్నిసార్లు ఫోన్ చేసినా సరైన స్పందన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇటువంటి అధికారుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రమేష్‌బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే రైతు సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గంజాయి రవాణా ముఠా అరెస్ట్..!

ఒక కిలో గంజాయి స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్.. మరో నిందితుడు పరార్



**నేటి సాక్షి - కోరుట్ల (రాధారపు నర్సయ్య) :** కోరుట్ల శివారులో..ఎస్ఐ చిరంజీవి 'గంజాయి ముఠా'ను పట్టుకున్న వైనం కలకలం రేపింది.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి డీఎస్పీ రాములు పర్యవేక్షణలో కోరుట్ల పోలీసులు గంజాయి రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కోరుట్ల పట్టణానికి చెందిన ఎండీ యాసర్ నూమాన్ (30), కొత్తూరి సిద్ధార్థ్ (24)లు గత కొంతకాలంగా మహారాష్ట్రలోని నాందేడ్ పట్టణానికి చెందిన ముజాహిద్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి కోరుట్ల పరిసర గ్రామాల యువతకు అధిక ధరలకు విక్రయించడానికి వచ్చినట్లు డిఎస్పీ రాములు తెలిపారు. ఈ క్రమంలో నిందితులు ఎర్టిగా కారు నంబర్ యూ-21-దీ-653లో నాందేడ్ వెళ్లి గంజాయి కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా కోరుట్ల శివారులోని వెటర్నరీ కాలేజీ ముందు పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. నిందితులు పొంతనలేని సమాధానాలు చెబుతూ..సరైన సమాచారం ఇవ్వకపోవడంతో కారును తనిఖీ చేయగా 'డ్యాస్ బోర్డు'లో దాచిన ఒక కిలో గంజాయిని ఎస్ఐ చిరంజీవి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.వీరి వద్ద నుంచి గంజాయితోపాటు,కారు, సెల్ ఫోన్ ను స్వాధీనపరుచుకున్నట్టు వివరించారు.కాగా వీరిద్దరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డీఎస్పీ

పోలీసుల విచారణలో నిందితులు గంజాయి విక్రయాల ద్వారా వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడినట్లు వెల్లడైనట్లు సమాచారం. మరో నిందితుడు ముజాహిద్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతడిని త్వరలోనే పట్టుకుంటామని డిఎస్పీ తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్తపడాలని, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని డీఎస్పీ రాములు సూచించారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి, సిబ్బంది సాగర్, రాజశేఖర్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ సమావేశంలో సిఐ లక్ష్మీనారాయణ ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి యువత భారీ చేరికలు

బండలింగపూర్‌కు చెందిన 30 మంది యువకులకు గులాబీ కండువాలు



**నేటి సాక్షి - మెట్‌పల్లి (రాధారపు నర్సయ్య) :** మెట్‌పల్లి లోని ఎమ్మెల్యే సంజయ్ క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో బండలింగపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మహిళ మృతిలి



**నేటి సాక్షి చిలుకూరు :** బంధువుల ఇంట్లో శుభకార్యానికి వచ్చి ఓ మహిళ గుండెపోటుతో మరణించిన ఘటన నేలకొండపల్లి మండలం రాజారాంపేటలో శనివారం జరిగింది. సూర్యాపేట జిల్లా చిలుకూరు (వీ) నారాయణపురానికి చెందిన పద్మ అనే మహిళ వేడుకలో ఉండగా అకస్మాత్తుగా ఛాతిలో నొప్పితో కుప్పకూలి పోయారు. కుటుంబ సభ్యులు వెంటనే నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

# ప్రజా దర్బార్లలో మంచంపై పింఛన్ కోసం వినతి

మంత్రిగారు మమ్మల్ని ఆదుకోండి..



**నేటిసాక్షి మే 9 తిరుమలాయపాలెం (రుద్రరాజు) :** తిరుమలాయపాలెం మండలం ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెట్టెలపాడు గ్రామానికి చెందిన కట్ట వీరయ్య అనే వృద్ధుడు ఎన్నో సంవత్సరాలుగా వాతము వ్యాధితో బాధపడుతున్నాడు పింఛన్ కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా గానీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజాదర్బార్ కార్యక్రమంలో స్వయంగా మంత్రి ని కలసి పింఛన్ కోసం గత కొంతకాలంగా ఎదురుచూస్తూ చివరకు గ్రామస్తుల సహాయంతో మంచంపై ప్రజా దర్బార్‌కు చేరుకున్న ఘటన హృదయ విదారకంగా మారింది. "మంత్రిగారు మమ్మల్ని రక్షించండి... మాకు మీరే దిక్కు" అంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వేడుకోవడంతో అక్కడి వాతావరణం భావోద్వేగానికి గురైంది వృద్ధుడి పరిస్థితిని స్వయంగా పరిశీలించిన మంత్రి వెంటనే అధికారులను ఆదేశించి పింఛన్ మంజూరు ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు.అధికారుల నిర్లక్ష్యంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్య ప్రజా దర్బార్ వేదికగా పరిష్కారం దిశగా అడుగులు వేయడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బిల్లగిరి ధనుంజయ్ సర్పంచి చిర్ర నర్సమ్మ ఉపసర్పంచ్ పంతంగి లక్ష్మీనారాయణ వార్డు సభ్యులు దొరికొండ వెంకటనారాయణ అంగడి నరేష్ పగిడిపల్లి బాబు పగిడిపల్లి సుమతి వంగూరి మధుబాబు వంగూరి రేణుక తదితరులు పాల్గొన్నారు

# ఇక పాఠశాల విద్యలోకి ఇంటర్..!- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

- రద్దు కానున్న ఇంటర్ బోర్డు.. నేడో రేపో ఆర్డినెన్స్ జారీ అవకాశం
- 10o2కు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు (TGSEB)గా నామకరణం..?




**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణలో పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విద్యను విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా స్కూల్ విద్యను 12వ తరగతి వరకు ఒకే వ్యవస్థలోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

### 100 ప్రభుత్వ పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టు

పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 100 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి 2026-27 విద్యా సంవత్సరంనుంచే 11వ తరగతి బోధన ప్రారంభించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ కొత్త విద్యా విధానం అమల్లోకి వస్తే పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఇకపై జూనియర్ కళాశాలలకు వెళ్లకుండా అదే పాఠశాలలో 11వ తరగతి (ప్లస్ టూ ఎడ్యుకేషన్ సిస్టమ్) చదవనున్నారు.

### ఒకే బోర్డు..'టిజిఎస్ఈబి' ఏర్పాటుకు కసరత్తు

ఈ విధానం విజయవంతమైతే తెలంగాణలో పాఠశాల, ఇంటర్ విద్యకు ఒకే బోర్డు ఉండనుంది. అంటే ప్రస్తుతం ఉన్న ఇంటర్ బోర్డు విలీనం కానున్నట్లు తెలుస్తోంది. 10o2 విద్యావిధానం అమలుకు సంబంధించి అవసరమైన మార్గదర్శకాలను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, విద్యాశాఖ అధికారులను ఆదేశించినట్లు సమాచారం.ఇంటర్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేస్తే ఇంటర్ బోర్డు రద్దు అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇకపై పాఠశాల, ఇంటర్ విద్యకు ఒకటే పరీక్షల బోర్డు ఉండే అవకాశం ఉంది.

### నేడో రేపో ఆర్డినెన్స్ జారీ..?

2026-27 నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి మరికొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో ప్రభుత్వం విలీన ప్రక్రియపై వేగం పెంచింది. ఎస్ఎస్సీ బోర్డు, ఇంటర్ బోర్డు రెండింటికీ వేర్వేరు చట్టాలు ఉన్నందున వాటిని సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నేడో రేపో ఆర్డినెన్స్ జారీ చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.విద్యాశాఖ ఇన్‌ఛార్జి సెక్రటరీ శ్రీదేవసేన సమక్షంలో పాఠశాల, ఇంటర్ విద్యాశాఖ అధికారులు సమావేశమై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఉమ్మడి బోర్డుకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు (టిజిఎస్ఈబి)గా నామకరణం చేస్తామని డిసెంబరులో విడుదల చేసిన 'రైజింగ్ తెలంగాణ' దార్శనిక పత్రంలో పేర్కొన్న అంశాన్ని మరోసారి చర్చించినట్లు తెలుస్తోంది.

### చట్టాల్లో కీలక మార్పులు

పాఠశాల విద్యలోకి ఇంటర్ విద్యను విలీనం చేయాలంటే ప్రస్తుతం అమల్లో ఉన్న రెండు చట్టాలను కలిపి ఒక కొత్త చట్టాన్ని రూపొందించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్-1982ను సవరించాల్సి ఉండగా, తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా చట్టం-1971ను రద్దు చేయాల్సి ఉంటుంది.ప్రస్తుతం విలీన ప్రక్రియపై కసరత్తు జరుగుతున్న తరుణంలో ప్రభుత్వ పరీక్షల విభాగం (ఎస్ఎస్సీ బోర్డు), ఇంటర్మీడియట్ విద్యామండలి (ఇంటర్ బోర్డు)ని కలిపి ఒకే ఉమ్మడి బోర్డును ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### కేంద్ర సూచనలతో వేగం.!

కేంద్ర విద్యాశాఖ సైతం ప్రతి రాష్ట్రంలో పదో తరగతి, ఇంటర్‌కు ఒకే బోర్డు ఉండాలని సూచించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కూడా పాఠశాల విద్యలోకి ఇంటర్ విద్యను విలీనం చేసే ప్రక్రియలో దూకుడు పెంచింది.

### డ్రాపౌట్స్ తగ్గించడమే ప్రధాన లక్ష్యం.!

ప్రతి ఏడాది సుమారు 5 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణులు అవుతున్నప్పటికీ, వారిలో చాలామంది ఇంటర్ లేదా తత్సమాన విద్యలో చేరకుండా చదువుకు దూరమవుతున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు పైచదువులకు దూరమవుతున్నారని ప్రభుత్వం గుర్తించింది.ఈ క్రమంలో డ్రాపౌట్స్ తగ్గించాలంటే పాఠశాల విద్య పరిధిలోకి ఇంటర్‌ను తీసుకురావడం మంచిదనే అభిప్రాయంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు సమాచారం.

### కేంద్ర నిధులు, మెరుగైన మౌలిక వసతులు

ఇంటర్‌ను పాఠశాల విద్యలో విలీనం చేస్తే సమగ్ర శిక్ష, పీఎం శ్రీ వంటి పథకాల కింద మరిన్ని నిధులు పొందే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే మౌలిక సదుపాయాలను మరింతగా పెంచుకునే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం జూనియర్ కళాశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు ఉన్నప్పటికీ పాఠశాలల్లో లేవు. ఈ రెండు వ్యవస్థలను కలపడం ద్వారా ల్యాబ్‌లు, లైబ్రరీలు, ఇతర సదుపాయాలను సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఒకే టీచర్లు ఉండటం వల్ల విద్యార్థుల బోధన సామర్థ్యాన్ని సులభంగా అర్థం చేసుకునే అవకాశం కూడా ఉంటుందని భావిస్తున్నార...

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

- మెట్‌పల్లి డివిజన్ డీఎస్పీ రాములు
- కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పొరుమల్ల గ్రామంలో 16 సీసీ కెమెరాల ప్రారంభం



**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో (రాధారపు నర్సయ్య) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలలో భాగంగా శనివారం మెట్‌పల్లి డీఎస్పీ రాములు మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొరుమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ గారు మాట్లాడుతూ.. గ్రామ భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేరాల నివారణ, నేరస్తుల గుర్తింపు, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సీసీ కెమెరాలు పోలీసులకు ఒక శక్తివంతమైన ఆయుధంలా మారాయని, ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో ఫుటేజ్ కీలకంగా ఉపయోగపడుతుందని వివరించారు.

### ట్రాఫిక్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

గ్రామంలో జరిగే చిన్న చిన్న సంఘటనల నుంచి పెద్ద ఘటనల వరకు ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ద్వారా తక్షణమే గుర్తించే అవకాశం ఉంటుందని డీఎస్పీ తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. పోలీసులకు ప్రజల సహకారం తోడైతేనే శాంతిభద్రతలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. అలాగే ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు మరియు బ్యాంక్ వివరాలు ఎవరికీ తెలియజేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై శ్రీధర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో ప్రతిభ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

**నేటి సాక్షి - మెట్‌పల్లి (రాధారపు నర్సయ్య) :** మెట్‌పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతిభ డయాగ్నోస్టిక్ సెంటర్ ను శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు నాణ్యమైన పరీక్షలు, మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్
ఆదివారం
10 మే 2026

# రైతులకు నష్టం వాటిల్లకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



- మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన బీఆర్ఎస్ నేతలు
- అకాల వర్షాలతో తడిసిన ధాన్యంపై రైతుల ఆందోళన

**నేటి సాక్షి - మెట్‌పల్లి ( రాధారపు నర్సయ్య ) :** రైతులకు నష్టం వాటిల్లకుండా అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌లతో కలిసి ఆయన మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. మార్కెట్ యార్డు మొత్తం మొక్కజొన్నతో నిండిపోవడంతో పాటు భారీగా వడ్లు కూడా కొనుగోలు కేంద్రాలకు చేరుకోవడం గమనించారు.

## అకాల వర్షాలతో రైతుల్లో ఆందోళన

ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా వరి ధాన్యం, మక్కలు తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి అడిషనల్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ప్రత్యేకంగా పరిశీలించి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మార్కెట్ యార్డులో టార్పాలిన్ల సౌకర్యాన్ని పెంచి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.

## రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

రైతులు కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇప్పటికే రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సమయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అండగా నిలవాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కామ్రేడ్ ఓంకార్ శతజయంతి సభ వాల్ పోస్టర్ విడుదల

**నేటిసాక్షి, నల్లబెల్లి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, అసెంబ్లీ టైగర్, ఎం సి పి ఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎం సి పి ఐ యు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా కార్యదర్శి, సహాయ కార్యదర్శి దామ సాంబయ్య, మార్త నాగరాజులు మాట్లాడుతూ...ఈనెల 12 సాయంత్రం 4 గంటలకు నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో జరిగే ముగింపు సభను వరంగల్ జిల్లా రైతాంగం, కార్మిక, కర్షక, యువజన, మహిళా లోకం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పిలుపునిచ్చింది. కామ్రేడ్ ఓంకార్ 1972 నుంచి 1994 వరకు వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి చట్ట సభలను పోరాట వేదికగా మలుచుకున్నారన్నారు . భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో, ప్రజల హక్కుల కోసం అసెంబ్లీలో గర్జించిన అసెంబ్లీ టైగరని తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించిన మహానేత ఓంకార్ అన్నారు.ఆయన ఆశయాల సాధన కోసం, ఎర్ర జెండా పట్టి నడిచిన ఆ మహనీయుడి శతజయంతి సభను వరంగల్ జిల్లా ప్రజలంతా జయప్రదం చేయాలన్నారు .కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ముగింపు సభకు నల్లబెల్లి మండలం నుండి వేలాదిమంది రైతులు, హమాలీలు, కూలీలు, మహిళలు తరలివెళ్లి విజయవంతం



చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టి డబ్ల్యు మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ మార్తా సుధ, కనకం కోర్నల్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



దోసపాటి గోపాల్

**నేటి సాక్షి,మునగాల:** పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించే మెడికల్ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే, లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్ పిలుపునిచ్చారు.శనివారం కొక్కిరేణి గ్రామంలో ములకలపల్లి కుమారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎంఎకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్పొరేట్ వైద్యం పేదలకు అందని ద్రాక్షలా మారుతోందని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. చిన్న చిన్న అనారోగ్యాలకు కూడా పేదలకు సరైన వైద్యం అందడం లేదని, ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు అభినందనీయమని పేర్కొన్న ఆయన, ఈ మెగా హెల్త్ క్యాంపులో కంటి, గుండె, ఆర్థో, స్త్రీల వైద్య నిపుణులు పాల్గొని సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం విశేషమన్నారు. క్యాంపులో గుర్తించిన కంటి సమస్యలున్న వారికి సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు.ఎంఎకేఆర్ ఫౌండేషన్ చైర్మన్, మునగాల మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది టేకులపల్లి శ్రీనివాసరావు, సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమట్ల వెంకటేశ్వరరావు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, గ్రామ సర్పంచ్ దాసరి శీను, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా దర్బార్

- ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి...
- ప్రజా దర్బార్ లో ప్రజల అర్జీలు పరిష్కరించేందుకు పక్కా ప్రణాళిక..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా దర్బార్ కు విశేష స్పందన...

**నేటిసాక్షి మే 9 తిరుమలాయపాలెం (రుద్రరాజు) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల దీవెనలతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధిని కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకొని సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నిర్వహించడం జరుగుతుందని ఒకో మండలంలో మూడు సెక్టార్లుగా విభజించి ఫస్ట్ సెక్టార్లో సుమారు 10 నుంచి 12 గ్రామాలను తీసుకొని ప్రజలందరి సమక్షంలో ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో రాష్ట్ర జిల్లా అధికారులు మండల గ్రామస్థాయి అధికారులు పాల్గొని అక్కడే ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పలు శాఖల అధికారులకు అప్పగించి త్వరితగదన తమ సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో ఇప్పటికే రెండు సెక్టార్ లలో ప్రజా దర్బార్ ని నిర్వహించగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మూడో విడత సెక్టార్ ను 15 గ్రామ పంచాయతీల ప్రజా దర్బార్ ను శనివారం నిర్వహించారు.పాలేరు నియోజకవర్గంలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని ప్రజల నుంచి వచ్చిన ఎక్కువ అర్జీలలో భూ సమస్యలు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు వృద్ధాప్య పెన్షన్లు పలు గ్రామపంచాయతీల అభివృద్ధి పనులకు సంబంధించి దరఖాస్తులు అందాయని అతి త్వరలో వాటి పరిష్కారానికి పక్కా ప్రణాళికతో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ. రాంబాబు, జిల్లా వైద్యశాఖ అధికారి రామారావు, నీటిపారుదల శాఖ సిఈ. మంగళంపూడి వెంకటేశ్వర్లు, ఈఈ. బాణాల రమేష్ రెడ్డి, హౌసింగ్ ఈఈ శ్రీనివాస్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, మద్దిలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, తాహసిల్దార్ లూథర్ విల్సన్, సర్పంచులు కామల్ల సువార్త నల్లమల్ల కీర్తి ధరావత్ సుజాత అజ్మీర నీలిమ గడిపుడి వెంకటనారాయణ కర్నాటి రాజేంద్రప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లిలో టి-10 క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**నేటి సాక్షి - మెట్‌పల్లి (రాధారపు నర్సయ్య) :** మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న టి-10 క్రికెట్ ప్రీమియర్ లీగ్‌ను తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు.యువత క్రీడల్లో రాణించాలి ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి వైస్ చైర్మన్ నవీన్ కౌన్సిలర్లు, టోర్నమెంట్ ఆర్గనైజర్లు, క్రీడాకారులు మరియు అభిమానులు పాల్గొన్నారు.





# మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొప్పుల అశోక్ నియామకం

## ప్రజాసేవకు దక్కిన గౌరవం



**నేటిసాక్షి మే 9 తిరుమలాయపాలెం (రుద్రరాజు) :** తిరుమలాయపాలెం: కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడిగా కొప్పుల అశోక్ నియమితులవడం మండల ప్రజలకు గర్వకారణమని పలువురు ప్రజాప్రతినిధులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా అశోక్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొంటున్నారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో విశేష సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని కొనియాడుతున్నారు. ప్రజా సేవలో చూపిన నిబద్ధత, పార్టీ పట్ల ఉన్న అంకితభావం కారణంగానే పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతను అప్పగించిందని అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పాలేరు శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కొప్పుల అశోక్‌కు మండల ప్రజలు, పార్టీ నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు మరింత సేవ అందిస్తానని కొప్పుల అశోక్ ఈ సందర్భంగా తెలిపారు.

# కార్యకర్త కుటుంబానికి తిక్కారెడ్డి అండ



**నేటి సాక్షి న్యూస్ ఏప్రిల్ 09 :**పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని పాలకుర్తి తిక్కారెడ్డి మరోసారి నిరూపించారు. ఐటిడిపి కోసిగి మండల అధ్యక్షుడు కోసిగి దాదా భార్య అనారోగ్యంతో బాధపడుతున్నారనే విషయం తెలుసుకున్న తిక్కారెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.50 వేల నగదు సహాయాన్ని అందజేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు టిడిపి కుటుంబం ఎల్లప్పుడూ తోడుంటుందని ఈ సందర్భంగా తిక్కారెడ్డి పేర్కొన్నారు. ఆయన చేసిన సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ యువ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి మృతికి తిక్కారెడ్డి ఘన నివాళి



**నేటి సాక్షి న్యూస్ ఏప్రిల్ 09 :** మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన టీడీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి సోదరుడు, టీడీపీ యువ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మిక మృతి చెందడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మరణవార్త తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి వెంటనే మాధవరం గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లా డుతూ.. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే మంచి యువ నాయకుడిని కోల్పోవ డం బాధాకరమన్నారు. శ్రీనివాస్‌రెడ్డి సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున పూర్తి అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్‌రెడ్డికి నివాళులర్పించారు.

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

## కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన జువ్వాడి నర్సింగ్ రావు



**నేటి సాక్షి - మెట్‌పల్లి (రాధారపు నర్సయ్య) :** మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ముందు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగ్ రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించేందుకు ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధికి మరిన్ని పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.



# జైస్వాల్, షెఫాలీకి నాడా నోటీసుల కలకలం

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, మహిళా క్రికెటర్ షెఫాలీ వర్మ డోప్ టెస్టింగ్ నిబంధనల అంశంతో వార్తల్లో నిలిచారు. నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) 'వేర్ అబౌట్' క్లాజ్ ప్రకారం ఆటగాళ్లు తమ లొకేషన్ వివరాలు ముందుగానే ఇవ్వాల్సి ఉండగా.. నిర్దిష్ట సమయాల్లో టెస్టింగ్ అధికారులకు అందుబాటులో లేకపోవడంతో వీరిద్దరి పేర్లపై 'మిస్డ్ టెస్ట్' నమోదు అయినట్టు సమాచారం. యశస్వి జైస్వాల్ గత డిసెంబర్‌లో, షెఫాలీ వర్మ నవంబర్‌లో టెస్టింగ్‌కు అందుబాటులో లేరని తెలుస్తోంది. అనంతరం వివరణ కోరుతూ నాడా పంపిన నోటీసులకు స్పందన ఆలస్యమైనట్టు ప్రచారం సాగుతోంది. దీంతో తుది నోటీసులు జారీ చేసి సమాధానం కోరినట్టు సమాచారం. అయితే ప్రస్తుతం వీరిద్దరిపై ఎలాంటి నిషేధం వచ్చే పరిస్థితి లేదని క్రీడా వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. నాడా, వాడా నిబంధనల ప్రకారం 12 నెలల్లో మూడుసార్లు టెస్టింగ్ మిస్ అయితేనే కఠిన చర్యలు ఉంటాయి. ప్రస్తుతం ఒక్కసారి మాత్రమే నమోదు కావడంతో తక్షణ ప్రమాదం లేకపోయినా.. ఈ వ్యవహారం భారత క్రికెట్‌లో చర్చనీయాంశంగా మారింది.



# లేడీ ఫ్యాన్ సెల్ఫీ కోసం వెయిట్ చేసిన రోహిత్

**హైదరాబాద్ :** ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి తన సింప్లిసిటీతో అభిమానుల మనసు గెలుచుకున్నాడు. ఓ మహిళా అభిమాని సెల్ఫీ కోసం ప్రయత్నిస్తుండగా.. ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ అయినా రోహిత్ ఓపికగా ఎదురుచూసి చివరకు సెల్ఫీ ఇచ్చాడు. ఐపీఎల్ 2026 సందర్భంగా హోటల్ నుంచి టీమ్ బస్సులోకి వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. సెక్యూరిటీ మధ్యలోనూ రోహిత్ అనుమతితో ఆ మహిళ ఆయన వద్దకు చేరుకుంది. అయితే ఫోన్ ఆఫ్ కావడంతో ఆమె కంగారు పడినా.. రోహిత్ తొందరపడకుండా వెయిట్ చేశాడు. టీమ్ బస్సు కదులుతున్న సమయంలో కూడా ఆమె పిలుపు విని డోర్ వద్ద ఆగి సెల్ఫీ ఇచ్చాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. అభిమానులు రోహిత్ సరళ స్వభావంపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# సమీకరణాలు మార్చేసి..

## ప్లే ఆఫ్స్‌లోకి దూసుకొచ్చిన కేకేఆర్



**హైదరాబాద్ :** ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ అద్భుతమైన కమ్‌బ్యాక్‌తో ప్లే ఆఫ్స్ రేసును ఆసక్తికరంగా మార్చేసింది. తొలి ఆరు మ్యాచ్‌ల్లో ఒక్క విజయం కూడా లేక తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న కేకేఆర్.. వరుసగా నాలుగు విజయాలతో ఒక్కసారిగా సమీకరణాలు మార్చి టాప్-4 పోరులోకి దూసుకొచ్చింది. ఢిల్లీ క్యాపిటల్స్‌పై 8 వికెట్ల భారీ విజయంతో కేకేఆర్ తమ నెట్ రన్‌రేట్‌ను గణనీయంగా పెంచుకుంది. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్, అనుకుల్ రాయ్ బౌలింగ్‌లో మెరిసితే.. ఫిన్ అలెన్ మెరుపు సెంచరీతో లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించాడు. ఈ విజయంతో కోల్‌కతా పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి చేరింది. సీజన్ ఆరంభంలో విమర్శలు ఎదుర్కొన్న కెప్టెన్ అజింక్య రహానే.. ఇప్పుడు జట్టును విజయపథంలో నడిపిస్తూ ప్రశంసలు అందుకుంటున్నాడు. మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో గెలిస్తే కేకేఆర్ నేరుగా ప్లే ఆఫ్స్ చేరే అవకాశముంది. దీంతో ప్రతి మ్యాచ్ ఇప్పుడు కోల్‌కతాకు కీలకంగా మారింది. ఆర్సీబీతో మే 13న జరగనున్న మ్యాచ్ కేకేఆర్ భవితవ్యాన్ని మరింత ప్రభావితం చేయనుంది. వరుస విజయాలతో ఊపుమీదున్న కోల్‌కతా.. ఇదే జోరు కొనసాగిస్తే ప్లే ఆఫ్స్‌లో సంచలనం సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# టైటాన్స్ జైత్రయాత్ర!

- శుభ్ మన్ గిల్, సాయి సుదర్శన్ సుడిగాలి ఇన్నింగ్స్
- రాజస్థాన్ బౌలర్ల ఊచకోత.. 229 పరుగుల భారీ స్కోరు
- ఛేదనలో కుప్పకూలిన రాయల్స్.. 77 పరుగుల తేడాతో పరాజయం
- 4 వికెట్లతో గుజరాత్ విజయంలో కీ రోల్ పోషించిన రషీద్ ఖాన్
- వరుసగా 4వ మ్యాచ్ లో గెలిచి జోరుమీదున్న గుజరాత్ టైటాన్స్





**జైపూర్ :** ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. జైపూర్ లోని సవాయి మాన్ సింగ్ స్టేడియం వేదికగా శనివారం జరిగిన మ్యాచ్ లో ఆతిథ్య రాజస్థాన్ రాయల్స్ పై గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించింది. బ్యాటింగ్ లో కెప్టెన్ శుభ్ మన్ గిల్, సాయి సుదర్శన్ సుడిగాలి ఇన్నింగ్స్ తో చెలరేగగా.. బౌలింగ్ లో రషీద్ ఖాన్ మాయాజాలంతో రాజస్థాన్ ను ఉక్కిరిబిక్కిరి చేశాడు. ఫలితంగా 77 పరుగుల భారీ తేడాతో గుజరాత్ అద్భుత విజయాన్ని అందుకుని టోర్నీలో వరుసగా 4వ గెలుపును తన ఖాతాలో వేసుకుంది.

### రాయల్స్ బౌలర్ల ఊచకోత..

టాస్ గెలిచిన రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే గుజరాత్ ఓపెనర్లు శుభ్ మన్ గిల్, సాయి సుదర్శన్ ఆరంభం నుంచే రాయల్స్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. పవర్ ప్లే 6 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 82 పరుగులు రాబట్టి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. సాయి సుదర్శన్ 36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 55 పరుగులు చేసి ఔటవ్వగా.. శుభ్ మన్ గిల్ 44 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 84 పరుగులు చేసి తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. జోస్ బట్లర్ 13 పరుగులకే వెనుదిరిగినా.. చివర్లో వాషింగ్టన్ సుందర్ (20 బంతుల్లో 37 నాటౌట్), రాహుల్ తెవాటియా (4 బంతుల్లో 14) దొరికిన బంతిని దొరికినట్లు బాదారు. దీంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 229 పరుగుల భారీ స్కోరు సాధించింది. రాజస్థాన్ బౌలర్లలో బ్రిజేష్ శర్మకు 2 వికెట్లు దక్కగా.. రవీంద్ర జడేజా, యశ్ పుంజా తలో వికెట్ పడగొట్టారు. జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్ పాండే భారీగా పరుగులు సమర్పించుకున్నారు.

### రషీద్ స్పిన్ ఉచ్చులో రాజస్థాన్..

230 పరుగుల కష్టమైన లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ ఏ దశలోనూ విజయం వైపు సాగలేదు. ఆరంభంలోనే ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ (16 బంతుల్లో 36), యశస్వి జైస్వాల్ (3) ఔటవడంతో రాయల్స్ కష్టాల్లో పడింది. కాసేపటికే హెట్ మెయర్ (6) కూడా పెవిలియన్ చేరాడు. ఈ దశలో రవీంద్ర జడేజా (25 బంతుల్లో 38), ధ్రువ్ జురెల్ (10 బంతుల్లో 24) ఇన్నింగ్స్ ను చక్కదిద్దే ప్రయత్నం చేసినా.. స్పిన్ మాంత్రికుడు రషీద్ ఖాన్ వారి ఆశలపై నీళ్లు చల్లాడు. తన అద్భుతమైన స్పిన్ తో మిడిలార్డర్ ను కుప్పకూల్చాడు. జురెల్ తో పాటు శుభమ్ దూబే (15), జడేజా, డొనొవన్ ఫెరీరా (4) వికెట్లను పడగొట్టి మ్యాచ్ ను గుజరాత్ వైపు తిప్పాడు. రషీద్ ఖాన్ 4 ఓవర్లలో కేవలం 33 పరుగులిచ్చి 4 వికెట్లు తీయగా.. కగిసో రబాడ 33 పరుగులిచ్చి 2 వికెట్లు, జేసన్ హోల్డర్ 12 పరుగులకే 3 వికెట్లు పడగొట్టి రాజస్థాన్ పతనాన్ని శాసించారు. మహ్మద్ సిరాజ్ కు 1 వికెట్ దక్కింది. దీంతో రాజస్థాన్ 16.3 ఓవర్లలో 152 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

# సచిన్‌తో పోల్చొద్దు

## వైభవ్‌పై జాదవ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున సంచలన ప్రదర్శన చేస్తున్న 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై మాజీ క్రికెటర్ కేదార్ జాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వైభవ్‌ను సచిన్ టెండూల్కర్‌తో పోల్చడాన్ని ఆయన తప్పుబట్టాడు. సచిన్ స్థాయిని ఎవరూ అందుకోలేరని, ఆయనతో యువ ఆటగాళ్లను పోల్చడం సరైనది కాదని స్పష్టం చేశాడు. సచిన్ టెండూల్కర్ కేవలం రికార్డుల ఆటగాడు మాత్రమే కాదని.. దశాబ్దాల పాటు భారత క్రికెట్‌కు అండగా నిలిచిన మహానుభావుడని జాదవ్ పేర్కొన్నాడు. 20 ఏళ్లకుపైగా ఒత్తిడిని తట్టుకుని కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచిన సచిన్‌తో ఎవరినీ తొందరగా పోల్చరాదని సూచించాడు. వైభవ్ సూర్యవంశీ ప్రతిభావంతుడని అంగీకరించిన జాదవ్.. ఇలాంటి పోలికలు యువ ఆటగాడిపై అనవసర ఒత్తిడిని పెంచుతాయని హెచ్చరించాడు. ప్రతి ఇన్నింగ్స్‌ను పరీక్షలా మార్చడం అతడి సహజ ఎదుగుదలకు ఆటంకమవుతుందని చెప్పాడు. సోషల్ మీడియా, మొబైల్‌కు దూరంగా ఉంటూ ఆటపై మాత్రమే దృష్టి పెట్టాలని వైభవ్‌కు సలహా ఇచ్చాడు. ఈ సీజన్‌లో రాజస్థాన్ తరఫున అద్భుత ఫామ్‌లో ఉన్న వైభవ్.. 10 ఇన్నింగ్స్‌ల్లో 404 పరుగులతో ఆకట్టుకుంటున్నాడు. సెంచరీ, రెండు అర్ధ సెంచరీలతో పాటు 237కు పైగా స్ట్రైక్‌రేట్‌తో మెరిసిన ఈ యువ సంచలనం ఇప్పటికే భారత క్రికెట్ భవిష్యత్తుపై భారీ ఆశలు పెంచుతున్నాడు.

# ఒక్క సెంచరీ.. ఎన్నో రికార్డులు



**హైదరాబాద్ :** ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఓపెనర్ ఫిన్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో అరుదైన రికార్డులు సృష్టించాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 47 బంతుల్లోనే శతకం బాది.. కేకేఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 5 ఫోర్లు, 10 భారీ సిక్సర్లతో నాటౌట్‌గా నిలిచిన అలెన్.. ఒక్క ఇన్నింగ్స్‌తోనే చరిత్రలో చోటు సంపాదించాడు. కేకేఆర్ తరఫున ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్ల జాబితాలో ఫిన్ అలెన్ మూడో స్థానానికి చేరాడు. బ్రెండన్ మెక్‌కల్లమ్ 13 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉండగా.. ఆండ్రీ రస్సెల్ 11 సిక్సర్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు అలెన్ 10 సిక్సర్లతో ఈ ప్రత్యేక జాబితాలో చేరాడు. అంతేకాదు.. కేకేఆర్ తరఫున ఐపీఎల్‌లో సెంచరీ చేసిన అరుదైన బ్యాటర్లలో కూడా తన పేరు నమోదు చేసుకున్నాడు. మెక్‌కల్లమ్, వెంకటేష్ అయ్యర్, సునీల్ నరైన్ తర్వాత ఈ ఘనత సాధించిన ఆటగాడిగా నిలిచాడు. మరోవైపు 2026లో మూడు టీ20 సెంచరీలు చేసిన తొలి న్యూజీలాండ్ బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో బ్రెండన్ మెక్‌కల్లమ్ తర్వాత శతకం సాధించిన రెండో న్యూజీలాండ్ బ్యాటర్‌గా ఫిన్ అలెన్ ప్రత్యేక గుర్తింపు పొందాడు. ఒక్క సెంచరీతో కేకేఆర్ చరిత్రలోనే కాకుండా న్యూజీలాండ్ క్రికెట్‌లోనూ తన పేరు బలంగా ముద్రించాడు.



# 'స్పిరిట్' కోసం ప్రభాస్ యాక్షన్ రెడీ

## పోలీస్ పాత్రకు ప్రత్యేక శిక్షణ.. భారీ ఫైట్ సీక్వెన్స్‌కు సిద్ధం

**హైదరాబాద్ :** ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'స్పిరిట్' సినిమా కోసం ప్రభాస్ భారీ యాక్షన్ సన్నివేశాల రిహార్సల్స్‌లో పాల్గొంటున్నట్టు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలో ప్రభాస్ తొలిసారి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండటంతో యాక్షన్, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు సమాచారం. కీలకమైన ఫైట్ సీన్ కోసం దాదాపు 100 మంది ఫైటర్లతో రిహార్సల్స్ జరుగుతున్నాయని, మే 10 నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభమయ్యే అవకాశముందని తెలుస్తోంది. పాత్ర కోసం ప్రభాస్ బరువు తగ్గి మరింత ఫిట్‌గా కనిపించనున్నారని టాక్. ఇందుకోసం కఠినమైన డైట్, వర్కౌట్ ప్లాన్‌ను అనుసరిస్తున్నారట. త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వచ్చే ఏడాది మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.


# రౌడీ జనార్ధన నుంచి రొమాంటిక్ పోస్టర్

## విజయ్ బర్త్‌డేకు స్పెషల్ ట్రీట్

**హైదరాబాద్ :** విజయ్ దేవరకొండ హీరోగా తెరకెక్కుతున్న 'రౌడీ జనార్ధన' చిత్రం నుంచి ఆయన పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో విజయ్ పాత్రను రొమాంటిక్ టచ్‌తో పరిచయం చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేశారు. 'ప్రపంచంతో పోరాడే వ్యక్తి.. కేవలం ప్రేమకు మాత్రమే లొంగిపోతాడు' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో విడుదలైన పోస్టర్‌లో విజయ్ స్టైల్, యాటిట్యూడ్ అభిమానులను ఆకట్టుకుంటోంది. మాస్ ఇమేజ్‌కు ప్రేమను జోడిస్తూ దర్శకుడు పాత్రను డిజైన్ చేసిన తీరు ఆసక్తి రేపుతోంది. రవి కిరణ్ కోలా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం మాస్, యాక్షన్, రొమాన్స్ మేళవింపుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. పోస్టర్ విడుదలతో సోషల్ మీడియాలో సినిమాపై చర్చ మరింత ఊపందుకుంది.




# 'పెద్ది' ట్రైలర్‌కు గ్రాండ్ ప్లాన్




**హైదరాబాద్ :** రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మల్టీ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' ప్రమోషన్స్ జోరందుకున్నాయి. జూన్ 4న విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మే 16న గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో నిర్వహించే అవకాశముందని సమాచారం. రామ్ చరణ్, జాన్వీ కపూర్, దర్శకుడు బుచ్చిబాబు సహా చిత్ర యూనిట్ ఈ వేడుకలో పాల్గొననున్నట్టు టాక్. నార్త్ ఇండియా మార్కెట్‌పై ఫోకస్‌తో ఈ లొకేషన్ ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. కేవలం ట్రైలర్ విడుదల కార్యక్రమంగా కాకుండా.. మ్యూజికల్ ఫెస్టివల్ తరహాలో ఈ ఈవెంట్‌ను నిర్వహించాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. ఇందులో సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ కూడా ఉండొచ్చన్న ప్రచారం మరింత ఆసక్తి పెంచుతోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ట్రైలర్‌తో సినిమా హైప్ మరింత పెరిగే అవకాశముందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ట్రైలర్ డేట్, ఈవెంట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# స్పోర్ట్స్ వేర్‌లో సెగలు రేపుతున్న నభా

## ఫిట్‌నెస్‌తో పాటు గ్లామర్ షో..

టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ తాజా జిమ్ ఫోటోలతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. స్పోర్ట్స్ వేర్‌లో స్టైలిష్‌గా మెరిసిన నభా.. ఫిట్‌నెస్‌తో పాటు గ్లామర్ టచ్‌తో అభిమానులను ఆకట్టుకుంటోంది. పౌడర్ బ్లూ స్పోర్ట్స్ బ్రా, హై వెయిస్ట్ లెగ్గింగ్స్‌లో నభా ఫిట్ అండ్ ఫ్యాషనబుల్ లుక్‌లో కనిపించింది. జిమ్‌లోని ప్రత్యేక లైటింగ్ మధ్య ఆమె స్టైల్ మరింత హైలైట్ అయింది. ట్రెండీ యాక్సెసరీస్, స్టైలిష్ హెయిర్ స్టైల్‌తో నభా తన ఫిట్‌నెస్ ఫోటోలను మరో స్థాయికి తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. నభా లుక్‌పై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఫిట్‌నెస్, ఫ్యాషన్ కలయికలో నభా మరోసారి తన ప్రత్యేకత చాటుకుంది.



# బోల్డ్ లుక్‌లో భాగ్యశ్రీ బోర్సే

## గ్లామర్‌తో మెరిసిన యంగ్ బ్యూటీ

**హైదరాబాద్ :** యంగ్ హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే బర్త్‌డే సందర్భంగా ఆమె నటిస్తున్న తమిళ చిత్రం 'సేయోన్' నుంచి మేకర్స్ స్పెషల్ ఫస్ట్‌లుక్ పోస్టర్లను విడుదల చేశారు. శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో భాగ్య శ్రీ కొత్త లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు 'లెనిన్' టీమ్ కూడా ప్రత్యేక పోస్టర్ విడుదల చేయడంతో అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. తాజాగా భాగ్య శ్రీ చాక్లెట్ బ్రౌన్ సీక్విన్ గౌన్‌లో గ్లామర్ టచ్‌తో ఆకట్టుకుంది. స్టైలిష్ అవుట్‌ఫిట్, సింపుల్ జ్యువెలరీ, వేవీ హెయిర్‌తో ఆమె లుక్ ప్రత్యేకంగా నిలిచింది. ఈ బర్త్‌డే పోస్టర్లు ప్రస్తుతం సోషల్ మీడియాలో భాగ్య శ్రీకు మరింత క్రేజ్ తీసుకొచ్చాయి.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 9666052221**

# జువ్వాడి నర్సింగరావు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలి

- జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ఆకాంక్ష
- వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన జువ్వాడి నర్సింగరావుకు మెట్‌పల్లి లో ఘన సన్మానం



**నేటి సాక్షి - మెట్‌పల్లి ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావును జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి శనివారం ఘనంగా సన్మానించారు. మెట్‌పల్లి పట్టణంలోని నర్సింగరావు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

### జువ్వాడి ఉన్నతంగా ఎదగాలి

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, పుప్పాల రాజేందర్ రావు తదితరులు నర్సింగరావుకు పుష్పగుచ్ఛం అందించి, పట్టువస్త్రాలు, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన కిషన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం వెలమ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిబద్ధత గల నాయకుడైన నర్సింగరావును చైర్మన్‌గా నియమించడం అభినందనీయమన్నారు. ఈ నియామకం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గానికి జగిత్యాల ప్రెస్ క్లబ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన వెలమ కుటుంబాల అభ్యున్నతికి కార్పొరేషన్ ద్వారా నర్సింగరావు చిత్తశుద్ధితో కృషి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, యువతకు స్వయం ఉపాధి రుణాలు, మహిళలకు ఆర్థిక చేయూత అందించే పథకాలను సమర్థంగా అమలు చేయాలని కిషన్ రెడ్డి సూచించారు. అలాగే ప్రజా సేవలో నర్సింగరావు మరింత ఉన్నత స్థాయికి చేరుకొని భవిష్యత్తులో ఎమ్మెల్యేగా, మరిన్ని కీలక పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

### పారదర్శకంగా పనిచేస్తా : జువ్వాడి

సన్మానానికి స్పందించిన జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వెలమ సామాజిక వర్గ ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి పారదర్శకంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# కళ్యాణలక్ష్మి, చెక్కు కోసం హత్యాయత్నం..! దిలాల్‌పూర్‌లో దారుణం

- కట్న కక్కుర్తి రక్తపాతం..!
- కళ్యాణలక్ష్మి చెక్కు డబ్బుల కోసం అత్తమామలపై అల్లుళ్ల కత్తిదాడి
- ముగ్గురికి తీవ్ర గాయాలు





**నేటి సాక్షి గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం లోని దిలాల్‌పూర్ గ్రామంలో కట్న దురాశ మరోసారి దారుణంగా బయటపడింది. అదనపు కట్నం, కళ్యాణలక్ష్మి చెక్కు డబ్బుల కోసం ఇద్దరు అల్లుళ్లు కలిసి అత్తమామలు, భార్యపై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొనగా, ఘటనపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామానికి చెందిన రాచకొండ నర్సింలు, నాగమణి దంపతులు తమకున్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి ముగ్గురు కూతుళ్లు ఉండగా ముగ్గురికీ వివాహాలు చేశారు. పెద్ద కూతురు లలితను వడ్డేపల్లి గ్రామానికి చెందిన శ్యామ్‌కుమార్కు, చిన్న కూతురు అనితను వేములగట్ గ్రామానికి చెందిన అరుణ్కు ఇచ్చి వివాహం జరిపించారు. అయితే పెళ్లయిన కొద్ది కాలానికే పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. శ్యామ్‌కుమార్ అదనపు కట్నం తీసుకురావాలని భార్య లలితను రోజూ వేధించడమే కాకుండా, అత్తమామలపై కూడా ఒత్తిడి పెంచుతూ గొడవలకు దిగేవాడని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. భార్యను అవమానించడం, దుర్భాషలాడడం, తరచూ ఇంటి నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు చేయడం వంటి ఘటనలు గత కొంతకాలంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు చిన్న కూతురు అనిత భర్త అరుణ్ కూడా కళ్యాణలక్ష్మి చెక్కు డబ్బులు తమకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అత్తమామలను తరచూ వేధింపులకు గురిచేస్తున్నాడని నర్సింలు, నాగమణి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరింపులకు దిగుతున్నాడని, ఇంటికి వచ్చి గొడవలు పెట్టి వెళ్లేవాడని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు అల్లుళ్లు శ్యామ్‌కుమార్, అరుణ్ ముందుగానే పథకం వేసుకుని దిలాల్‌పూర్ గ్రామానికి చేరుకున్నారు. ఇంట్లో ఉన్న అత్తమామలు నర్సింలు, నాగమణి, అలాగే లలితపై ఒక్కసారిగా కత్తులతో దాడికి తెగబడ్డారు. చంపాలనే ఉద్దేశంతో విచక్షణారహితంగా కత్తిపోట్లు పొడిచారని బాధితులు చెబుతున్నారు. దాడిలో నర్సింలు, నాగమణి, లలితలకు తీవ్ర రక్తస్రావం కావడంతో ముగ్గురూ రక్తపు మడుగులో కుప్పకూలిపోయారు. వారి అరుపులు విన్న చుట్టుపక్కల వారు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని చూసి షాక్‌కు గురయ్యారు. గ్రామస్తులు తక్షణమే స్పందించి 108కు సమాచారం అందించి, గాయపడిన వారిని అత్యవసర చికిత్స కోసం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించి కేసు నమోదు చేశారు. ఈ ఘటనను హత్యాయత్నంగా పరిగణించి దర్యాప్తు ప్రారంభించారు. దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్యామ్‌కుమార్, అరుణ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కట్నం కోసం, ప్రభుత్వ పథకాల డబ్బుల కోసం కుటుంబ సభ్యుల ప్రాణాలపైకి రావడం అత్యంత దుర్మార్గమని గ్రామస్తులు మండిపడుతున్నారు. కట్న దురాశతో మరో కుటుంబం రక్తపాతం పాలైన ఘటనగా స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పోలీసులు కేసు విచారణ కొనసాగిస్తుండగా, బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

# రేపు హైదరాబాద్‌లో జరగబోయే మోదీ సభను విజయవంతం చేయాలి

### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.



**నేటి సాక్షి వికారాబాద్ :** హైదరాబాద్‌లో రేపు జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ గారి బహిరంగ సభను విజయవంతం చేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, వికారాబాద్ జిల్లా నుంచి బీజేపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు భారీగా తరలి వచ్చి మోదీ సభను విజయవంతం చేయాలి" అని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మోదీ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన బీజేపీ కార్యకర్తలకు సూచించారు. అస్సాం రాష్ట్ర లో బీజేపీ పాలిత రాష్టం. వెస్ట్ బెంగాల్ మమత బెనర్జీ నీ ఓడించి బిజెపి మన తెలంగాణ లో మోడీ ఏంచేస్తలేదు. ఒకటి కుటుంబ పార్టీ, మరొకటి దివాళా పార్టీ ఇపుడు మోడీ వస్తుంటే ఫ్లెక్సీ లు చిపండం జరిగింది. రేపు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో బీజేపీ సబ ఉంటది. రైతన్న ఆదుకుంటుంటే మోడీ ప్రభుత్వం మే. ప్రతి రైతు కుటుంబనికి 1 లక్ష మోడీ ప్రభుత్వం మే ఇస్తుంది. ఇక్కడ ఉన్న ప్రభుత్వం కేంద్రం దగ్గర కీ చిప్ప పట్టుకొని పోతో ఎంతో కొంత ఇస్తుంది. పాత కాళేశ్వరం కట్టి అప్పులు కడుతున్నాము. ఇపుడు డబ్బులు ఏమీలేవు అని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఏతేస్తుంది. ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా ధనిక జిల్లా అని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు, మాజీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, టౌన్ అధ్యక్షులు గిరీష, పండు గౌడ్ సీనియర్ నాయకులు శివరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- రైతుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ చేయాలి.
- జిల్లాలో తేమ పేరుతో తరుగు పేరుతో దోపిడీ అరికట్టాలి.
- కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస వసతులు కల్పించాలి.



**నేటి సాక్షి వికారాబాద్ :**వికారాబాద్ జిల్లా బంటారం మండల కేంద్రం ఆయా గ్రామాల లో పర్యటన చెయ్యడం జరిగింది. మక్కా జొన్న పసుపు రైతులు రోడ్లపై కళ్లలో నిల్వ చేసి పంటలు ఆరబెడుతున్నారు. అకాల వర్షాలకు పంటలు కళ్లలో తడిసి ముద్ద అవుతున్నాయి. వారికి ప్రభుత్వం అండగా ఉండి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పరి నర్సింలు రైతులు డిమాండు చేశారు. లేనిచో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహిపాల్ ప్రకాశం శ్రీనివాసు ప్రశాంత్ ఈశ్వర్ అశోక్లు కృష్ణ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బంద్ వెళ్తున్న బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులను అరెస్టు



**నేటి సాక్షి గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** కరీంనగర్లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి తీవ్రంగా ఖండిస్తూ ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల మధ్య వైరుధ్యం ఉండొచ్చు విభేద భేదాభిప్రాయాలు ఉండొచ్చు కానీ చరిత్రలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరుతూ ప్రభుత్వ ఆస్తులు ప్రజా ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని నిన్నటి రోజు గురువారం నాడు గంగుల కమలాకర్ అన్న క్యాంప్ కార్యాలయం పై ఎందుకు బయలుదేరిన ఉండగా మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను శనివారం నాడు గన్నేరువరం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నేత సుధాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల ప్రభాకర్ సింగల్ విండో మాజీ డైరెక్టర్ గొల్లపల్లి రవి బొడ్డు శ్రీనివాసులను అరెస్టు చేయడం జరిగింది

# ఘనంగా కంఠ మహేశ్వరుని విగ్రహాల ప్రతిష్టాపన

### ఉత్సవాలకు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**నేటిసాక్షి,నల్లబెల్లి :** మండలంలోని బొల్లోనిపల్లి లో శ్రీ కంఠ మహేశ్వరుని ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీ కంఠ మహేశ్వరా స్వామి,సూరమాంబ దేవి,రేణుక ఎల్లమ్మ,వనం మైసమ్మ,పోతారాజు విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఈ విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ హాజరైనారు. అనంతరం శ్రీ కంఠ మహేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించడం జరిగింది. ఉదయం 6 గంటలకు ఆలయంలో మామిడి తోరణాలతో అలంకరణ,9 గంటలకు గౌడ సభ్యులకు మాలదారణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కి రాము గౌడ్, జక్కి సాంబయ్య గౌడ్,సాంబయ్యగౌడ్,తిప్పని లక్ష్మి రవీందర్ గౌడ్,తిప్పని రజిత మహేందర్ గౌడ్,తిప్పని సృజన,లింగమూర్తి గౌడ్, గౌడ సంఘం బొట్టు పెద్ద మనిషి తిప్పని సాంబయ్య గౌడ్,,సారకోల పెద్ద మనిషి మేడిపల్లి ప్రసాద్ గౌడ్,అధ్యక్షులు కోటగిరి దేవేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు గాజర్ల రాజు గౌడ్,కార్యదర్శి కోటగిరి రమేష్,బోడిగే రాజు గౌడ్,సభ్యులుబోడిగే సాంబయ్య గౌడ్,గాజర్ల రాంచంద్రు గౌడ్,గాజర్ల సారంగపాణి గౌడ్,తిప్పని సంపత్ గౌడ్,గట్టు సారయ్య గౌడ్,జక్కి రాములు గౌడ్,దేవేందర్ గౌడ్,పిడిమల్ల రాజేష్ గౌడ్,స్వామి గౌడ్,సమ్మాలు గౌడ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య.....



**నేటి సాక్షి నారాయణపేట, మే 9 (రిపోర్టర్ ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరియైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధిస్తూ వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ చైతన్య మాట్లాడుతూ... వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదు అని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు, వాహనాలకు సంబంధించిన ఆర్సి, లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని ఎస్ఐ గారు తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి పోలీసు వారికి సహకరించాలని ఎస్ఐ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.

# వికారాబాద్ డిప్యూటీ డీఆర్డీవోగా సత్తయ్య



**నేటి సాక్షి వికారాబాద్ :**వికారాబాద్ లో గతంలో వికారాబాద్‌లో ఎంపీడీఓగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన శ్రీ సత్తయ్య సార్ తిరిగి వికారాబాద్ జిల్లా డిప్యూటీ డీఆర్డీవో గా నియమితుల య్యారు. ఎంపీడీఓగా పనిచేసిన కాలంలో గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తనదైన ముద్ర వేసిన సత్తయ్య తిరిగి జిల్లాకు రావడం పట్ల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా డిప్యూటీ డీఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించబోతున్న సత్తయ్య గారికి పలువురు అధికారులు, సిబ్బంది, శ్రేయోభిలాషులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ, గ్రామీణాభివృద్ధి పథకాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని ఆకాంక్షిస్తున్నారు.

# కన్నుల పండుగలా విజయ వినాయక స్వామి కళ్యాణోత్సవం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి 9 :** మండలంలోని సింగిరిగుంటలో విజయ వినాయక స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఉదయాన్నే గ్రామస్తులు భక్తుల సమక్షంలో వేద పండితులు సిద్ధి బుద్ధి వినాయక స్వాములకు కల్యాణాన్ని శాస్త్ర సంబంధితంగా నిర్వహించారు, ఉదయం నుంచి ఆలయంలో పలు హోమాధి కార్యక్రమాలతో సింగిరి గుంట దద్దరిల్లింది చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు ఇతర ప్రదేశాల నుంచి అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకోవడంతో భక్తజనసంద్రమైంది .మేళ తాళాలు మంత్రోచ్ఛారణ మధ్య శ్రీ విజయ వినాయక స్వామి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు, గ్రామస్తులు భక్తాదులచే ప్రాకారోత్సవం ధ్వజస్తంభ పూజ గణపతి హోమం ఒంటి కార్యక్రమాలు నిర్వహించారు, అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగిరిగుంట గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు,

# ఘనంగా ఆంజనేయ స్వామి పూజలు





**నేటి సాక్షి, నారాయణపేట, మే 9, (రిపోర్టర్ ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లా లో ని మరికల్ మండలంలో ని జిన్నారం గ్రామ లో శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా, బాలసంస్కార కేంద్రం , రామాయణం పోటీలు, ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల భాగంగా హిందూ సమ్మేళనాల గురించి భక్తులకు, గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు భక్తులు హాజరై స్వామివారి దీవెనలు అందుకున్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**బుగ్గారం, మే9,(నేటిసాక్షి ) :** బుగ్గారం మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో వచ్చిన సీసీ రోడ్డు పనులు శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మిగిలిన సీసీ రోడ్డులు అభివృద్ధి పనులు త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పూర్తి అయ్యేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అయన వెంట మాజీ ఎంపిటిసి నగునూరి రామగౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జంగ శ్రీనివాస్,తాడేపు లింగన్న, వార్డు మెంబర్ జక్కుల లింగన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజన్న కాంగ్రెస్ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

# ఏటీఎం దొంగల అరెస్టు

## కేసు వివరాలు వెల్లడించిన సిఐ ఎన్ డి.ప్రసాద్



**నేటిసాక్షి, మిర్యాలగూడ:** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలోని ఏటీఎంలో దొంగతనానికి పాల్పడిన నిందితులను శనివారం స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్ శనివారం కేసు వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వివరాల ప్రకారం...నేరేడుచర్ల మండలం రామాపురం గ్రామానికి చెందిన మోత్కూరు రమణాచారి, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేరే మోహన్ రెడ్డి లు జడ్చర్లలో సెక్యూరిటీ గార్డ్ లుగా పనిచేస్తున్నారు. కాగా ఏప్రిల్ 23 వ తారీకున పాత స్నేహితుడైన లావూరు తండాకు చెందిన రమేష్ ను కలవడానికి దామరచర్లకు వచ్చినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని వైన్ షాప్ లో మద్యం సేవించిన, అనంతరం తమ ఆర్థిక ఇబ్బందులు తొలగాలంటే ఏటీఎంలో దొంగతనానికి పాల్పడేందుకు యూట్యూబ్లో వీడియోలను వీక్షించారు. రమేష్ అక్కడి నుంచి వెళ్లిపోయిన అనంతరం, అర్ధరాత్రి సమయంలో రాడ్ ద్వారా ఏటీఎంను పగలగొట్టడంతో అలారం మోగగా అక్కడ నుంచి పరారయ్యారు. సీసీ టీవీ కెమెరాలను పరిశీలించి నిందితులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. రమణాచారి రామాపురం నుండి సామాన్లు జడ్చర్లకు తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని, రిమాండ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్ట్ కార్మికులకు పని భద్రత కల్పించాలి

- స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి : ఏఐటీయూసీ
- కార్మికుల నిరసనలకు సంఘీభావం ప్రకటించిన ఏఐటీయూసీ నాయకులు
- ఆర్ఎఫ్‌సీఎల్ ప్రధాన గేటు వద్ద నిరసనలు



**నేటి సాక్షి - రామగుండం :** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) ప్రధాన గేటు ఎదుట గత రెండు రోజులుగా కాంట్రాక్ట్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో కార్మికులకు మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం తెలిపారు.

### కార్మికులకు పని భద్రత కల్పించాలి

ఈ సందర్భంగా ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు, సీపీఐ కమాన్‌పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం మాట్లాడుతూ కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి

స్థానిక ప్రజల ఆందోళనల ఫలితంగానే ఫ్యాక్టరీ ప్రారంభమైందని, ఇప్పుడు నాన్-లోకల్ అధికారులు, కాంట్రాక్టర్లు వలస కార్మికులతో ఫ్యాక్టరీ నడపాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. వెంటనే వలస కార్మికులను తొలగించి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

### తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

ఇటీవల తొలగించిన ఏడుగురు కార్మికులను వెంటనే తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.కార్మికులకు ఆసుపత్రి సదుపాయం, ఈఎస్ఐ-ఈపీఎఫ్, బోనస్, హైట్ అలవెన్స్, డస్ట్ అలవెన్స్, భద్రతా పరికరాలు, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కార్మికుల పిల్లలకు ఉచిత విద్య, పని ప్రదేశాలకు వెళ్లేందుకు కన్వీనియన్స్ వాహనాలు, మంచినీటి సదుపాయం, రక్షణ చర్యలు కల్పించాలని డిమాండ్ చేశారు.

### పోరాటంతోనే సమస్యల పరిష్కారం

ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పోరాటానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు హామీ ఇచ్చారు.సమస్యలకు పరిష్కారాలు అడిగితే రావు.. పోరాడి సాధించుకోవాలంటూ కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర సమితి నాయకులు కలికోట సతీష్ కుమార్, మామిడిపల్లి శ్రీనివాస్, షేక్ మసూద్, గౌరీ శ్రీ, బొగే వందన, పిట్టల అమూల్య, సకటం రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు బ్లూ ఆర్మీ ఉద్యమం

- సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్
- ఈనెల 15న వర్షకొండలో బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభ
- భారీగా తరలిరావాలని ప్రజలకు నాయకుల పిలుపు
- కోరుట్లలో బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభ కరపత్రం ఆవిష్కరణ



**నేటి సాక్షి - కోరుట్ల :** కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభ కరపత్రాన్ని అంబేద్కర్, పూలే వాదులు ఘనంగా ఆవిష్కరించారు. అఖిలపక్ష ప్రజాసంఘాలు, అంబేద్కర్ వాదులు కలిసి ఈనెల 15న ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో నిర్వహించనున్న బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపనే లక్ష్యంగా బ్లూ ఆర్మీ సంస్థను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమానికి అన్ని కుల సంఘాలు, ప్రజాసంఘాలు, అంబేద్కర్ వాదులు, సామాజిక న్యాయం కోరుకునే ప్రతి వర్గం సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 15న నిర్వహించనున్న ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకే బ్లూ ఆర్మీ ఉద్యమం

ఈ సందర్భంగా సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో అనేక ఉద్యమ సంఘాల్లో పనిచేసిన నిస్వార్థ నాయకులు ఈ సంకల్పానికి పూనుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్ తరాలకు బహుజన పితామహుల ఆశయాలను చేరవేసే దిశగా ఈ బ్లూ ఆర్మీ ఉద్యమం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ లక్ష్యాన్ని స్వీకరించి ఆశీర్వదించాలని కోరారు. ఉద్యమాల ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బ్లూ ఆర్మీ కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు.

### ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపు

ఈనెల 15న ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో నిర్వహించనున్న బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మొహమ్మద్ ముజాహిద్ ప్రజలకు పిలుపునిచ్చారు. బహుజన వర్గాల హక్కుల సాధన కోసం ఏర్పడుతున్న ఈ ఉద్యమానికి యువత, ప్రజాసంఘాలు, సామాజిక న్యాయం కోరుకునే ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, అంబేద్కర్ సంఘాల నాయకులు భూపెల్లి నాగేష్, ఉయ్యాల శోభన్, రాజ గంగారాం, నిర్వాహకులు రాజేష్ రక్షక్, బొబ్బిలి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు



- కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు హెచ్చరికలు
- ఆకస్మిక తనిఖీల్లో ప్లాస్టిక్ స్వాధీనం.. రూ.10,200 జరిమానా
- ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ తప్పనిసరి : మున్సిపల్ అధికారులు హెచ్చరిక

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణంలోని కిరాణా దుకాణాలు, కూరగాయల షాపులు, టిఫిన్ సెంటర్లలో మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వ్యాపారులు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను స్వాధీనం చేసుకుని మొత్తం రూ. 10,200 జరిమానా విధించారు. ఈ సందర్భంగా వ్యాపారులకు బట్ట సంచుల వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయని దుకాణదారులను వెంటనే లైసెన్సులు పునరుద్ధరించుకోవాలని సూచించారు.

### ప్లాస్టిక్ నిషేధం అమలు తప్పనిసరి

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిషేధించాల్సిందేనని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే దుకాణాలను సీజ్ చేసే చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపారులు వెంటనే లైసెన్స్ పొందాలని సూచించారు. వ్యాపార కార్యకలాపాల ద్వారా వెలువడే చెత్తను తడి, పొడి, హానికర వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేకపోతే ఎస్డబ్ల్యూఎం-2019 చట్టం ప్రకారం జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, ఇంఛార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, జవాన్లు విష్ణువర్ధన్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు మున్సిపల్ అధికారులు మరింత కఠిన చర్యలు చేపడతామని తెలిపారు.

# రేడియల్ రింగ్ రోడ్‌ను వ్యతిరేకిస్తూ ఎమ్మార్వోకు రైతుల వినతి



**నేటి సాక్షి, దోమ (సురేష్ మోత్కూర్.) :**దోమ మండలం పాలేపల్లి గ్రామంలో ప్రతిపాదిత రేడియల్ రింగ్ రోడ్ విస్తరణపై ఎమ్మార్వో గోవిందమ్మ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ా==) నుండి షాబాద్ మీదుగా లగచర్ల రీజినల్ రింగ్ రోడ్ (===) పరిధి వరకు నిర్మించనున్న ఈ రేడియల్ రోడ్ వల్ల వందల ఎకరాల సాగుభూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పాలేపల్లి గ్రామ పరిధిలో పంట భూములు, బోర్లు, చెట్లు, వ్యవసాయ ఆధారిత జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. తరతరాలుగా సాగుచేస్తున్న భూములను రహదారి పేరిట తీసుకోవడం అన్యాయమని, రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని కోరారు. సరైన నష్టపరిహారం, పునరావాసం కల్పించకుండా భూసేకరణ చేపట్టవద్దని రైతులు స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మార్వో గోవిందమ్మ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

TGTEL/25/A1737 | NETI SAKSHI











# నిజాయితీకి నిలువెత్తు 'వజ్రం'!

## ప్రజాసేవకు చిరస్థాయి చిరునామా 'జువ్వాడి రత్నాకర్ రావు'.!

## పదవులకు వన్నె తెచ్చిన మహానేతకు 6వ వర్ధంతి నివాళి

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన సేవామూర్తి

### రాజకీయాల్లో విలువలకు ప్రతీకగా నిలిచిన జువ్వాడి జీవితం యువతకు స్ఫూర్తి

**రాజకీయాల్లో పదవులు సంపాదించిన వారు చాలామందే ఉంటారు.! కానీ పదవులకే గౌరవం తీసుకొచ్చిన నాయకులు చాలా అరుదు.! ప్రజల కోసం బతికి...ప్రజల కోసమే చివరి శ్వాస వరకు ఆలోచించిన మహానేత జువ్వాడి రత్నాకర్ రావు.! ఆయన పేరు వినగానే గుర్తొచ్చేది నిజాయితీ..**

నిరాడంబరత... నిస్వార్థ సేవ.! అధికారాన్ని అహంకారంగా కాదు..బాధ్యతగా భావించిన నాయకత్వం ఆయనది.! పేదల కష్టాన్ని తన బాధగా భావించిన మనసు ఆయనది.! ప్రజల సమస్యలు వినడమే కాదు... పరిష్కారం కోసం పరితపించిన సేవా తపస్వి.! చివరి శ్వాస వరకు 'ప్రజలే నా కుటుంబం' అని నమ్మిన ప్రజానాయకుడు.!అందుకే ఆయన భౌతికంగా దూరమైనా..ప్రజల హృదయాల్లో మాత్రం చిరంజీవిగా నిలిచిపోయారు..! మే 10న ఆయన 6-వర్ధంతి సందర్భంగా ప్రజల గుండెల్లో మళ్లీ జువ్వాడి జ్ఞాపకాలు తడితడిగా మెరిసిపోతున్నాయి.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

### సర్పంచ్ స్థాయి నుంచి మంత్రి పదవి వరకు... ప్రజాసేవే లక్ష్యం.!




1928 అక్టోబర్ 4న జన్మించిన జువ్వాడి రత్నాకర్ రావు గ్రామ సర్పంచ్‌గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం జగిత్యాల పంచాయతీ సమితి అధ్యక్షుడిగా, పీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, ఏఐసీసీ సభ్యుడిగా, వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలకవర్గ సభ్యుడిగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా, చివరకు వైఎస్ హయాంలో దేవాదాయ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా పనిచేశారు. అయితే ఆయనకు పదవులు ప్రతిష్ట కోసం కాదు... ప్రజలకు మరింత సేవ చేయడానికి మార్గాలుగా మాత్రమే కనిపించేవి. 'ప్రజలు అడగకముందే వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాల'నేది ఆయన రాజకీయ తత్వం.

### ప్రజలే కుటుంబం.. సేవే జీవితం.!



తొమ్మిది పదుల వయసులో కూడా ప్రజల సమస్యల గురించే ఆలోచించిన అరుదైన నాయకుడు జువ్వాడి రత్నాకర్ రావు. వృద్ధాప్యంలో విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కూడా ధర్మపురి, బుగ్గారం, జగిత్యాల ప్రాంత ప్రజల సమస్యలపై ఫోన్‌లు చేసి అధికారులతో మాట్లాడేవారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న రోజులలో కూడా తన ఆరోగ్యం గురించి కాకుండా ప్రజా సమస్యల గురించే మంత్రులతో చర్చించడం ఆయన సేవాభావానికి నిదర్శనం. మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్, కొప్పుల ఈశ్వర్‌లను కలిసిన సందర్భాల్లో కూడా ప్రజల అవసరాలు, అభివృద్ధి పనుల గురించే గుర్తుచేసి పరిష్కారం కోరడం ఆయన గొప్పతనాన్ని చాటింది.

### సేవా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న జువ్వాడి కుటుంబం

జువ్వాడి రత్నాకర్ రావు చూపిన విలువల బాటలో ఆయన కుటుంబం కూడా ప్రజల మధ్య సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఆయన తనయుడు జువ్వాడి నర్సింగరావు ప్రస్తుతం వెలమ సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ప్రజలకు చేరువగా ఉంటున్నారు. అలాగే ఆయన తమ్ముడు జువ్వాడి కృష్ణారావు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. నేడు 'జువ్వాడి బ్రదర్స్' అనే పేరు నియోజకవర్గంలో ఒక విశ్వాసానికి ప్రతీకగా మారింది. ఇది కేవలం ఒక రాజకీయ కుటుంబం కాదు... ప్రజలతో బంధాన్ని కొనసాగించిన విలువల వారసత్వం.

### ప్రజల గుండెల్లో చిరంజీవి.!

రాజకీయాల్లో పదవులు శాశ్వతం కావు... కానీ ప్రజల గుండెల్లో నిలిచే పేరు మాత్రం శాశ్వతం. జువ్వాడి రత్నాకర్ రావు అదే సంపాదించారు. ఆయన భౌతికంగా దూరమైనా... ఆయన నడిచిన దారి ఇంకా ప్రజల మధ్యే ఉంది. ఆయన పేరు ఇంకా నమ్మకానికి చిరునామా. ప్రజాసేవ అంటే ఏమిటో తన జీవితంతో చూపించిన మహానేత జువ్వాడి రత్నాకర్ రావుకు 6-వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.!!



### రాజకీయాల్లో విలువలకు ప్రతీక... నిరాడంబర జీవితం.!




తెల్లని ధోతి, లాల్చీ, ఆరడుగుల ఆకారం, నిండైన చిరునవ్వు... ఇవే జువ్వాడి బాహ్య రూపం. కానీ ఆ రూపం వెనుక అపారమైన మానవత్వం దాగి ఉండేది. అవినీతి, కక్షలు, దౌర్జన్యాలు ఆయన రాజకీయ జీవితానికి దూరం. పేద -- ధనిక తేడా లేకుండా అందరినీ సమానంగా చూసేవారు. ప్రజలతో కలిసిమెలిసి ఉండడం, సహాయం చేసినా ప్రచారం కోరుకోకపోవడం ఆయన వ్యక్తిత్వ ప్రత్యేకత. అందుకే నేటికీ ప్రజలు 'జువ్వాడి అంటే నమ్మకం... జువ్వాడి అంటే మనిషితనమ'ని గర్వంగా చెబుతుంటారు.

### రాజకీయ ప్రత్యర్థులూ గౌరవించిన మహానేత



ధర్మపురి ప్రజలతో విడదీయరాని బంధం కలిగిన జువ్వాడి రత్నాకర్ రావు సేవలకు గుర్తింపుగా రాజకీయ ప్రత్యర్థులే ఆయనకు నివాళులు అర్పించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వంత ఖర్చుతో జువ్వాడి విగ్రహాన్ని తయారు చేసి ప్రతిష్ఠించడం ఆయనకు ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోంది. ప్రజా సేవకు పార్టీలు, రాజకీయాలు అతీతమని నిరూపించిన నాయకుడు జువ్వాడి. ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించడానికి భారీ ప్రచారం అవసరం లేదని... నిజాయితీ, అందుబాటు, మానవత్వం ఉంటే చాలని ఆయన జీవితం చెబుతోంది.






# విడిపోతే పడిపోతాం
# కలిసి ఉంటే నిలబడతాం!

## కోరుట్లలో ఘనంగా హిందూ సమ్మేళనం

## అష్టలక్ష్మీ దేవాలయంలో భక్తి, ఐక్యత సందేశం

## అలరించిన చిన్నారుల నృత్యాలు

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య) :** కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఉన్న అష్టలక్ష్మీ దేవాలయంలో 'ఏకలవ్య బస్తీ' కోరుట్ల నగరం ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 'విడిపోతే పడిపోతాం.. కలిసి ఉంటే నిలబడతాం.. ఒకే తత్త్వం అదే కదా మన బలం' అనే నినాదాలతో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హిందువులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం కాషాయ జెండాలు, ఆధ్యాత్మిక నినాదాలతో మార్మోగింది. కార్యక్రమం ప్రారంభంలో ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించి దేశ శాంతి, సమాజ ఐక్యత కోసం ప్రార్థనలు చేశారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్న వేళ.!

హిందూ సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు ప్రదర్శించిన భక్తి గీతాలు, శాస్త్రీయ నృత్యాలు, హిందూ సంస్కృతి ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భజనలు, హారతులతో కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మిక వాతావరణం తీసుకొచ్చారు. యువతలో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

### హిందూ ఐక్యతే సమాజ బలం.!

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ హిందూ సమాజం ఐక్యంగా ఉంటేనే ధర్మ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో యువత భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం విలువలను తెలుసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక చైతన్యం, పరస్పర సహకారం పెంపొందించడమే హిందూ సమ్మేళనాల ప్రధాన ఉద్దేశమని వివరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.





# అమ్మ! సార్.. అమ్మ అంతే!

**ఈ ప్రపంచంలో కన్నీటి విలువ తెలిసిన ఏకైక హృదయం.!**

**తన బిడ్డ కోసం నిశ్శబ్దంగా కరిగిపోయే దీపం**

**బాధను నవ్వుగా మార్చే మహాశక్తి**

**తల్లి అనే పదం వినగానే ఎందుకో తడిసి ముద్దయ్యే గుండె.!**

**నేడు 'అంతర్జాతీయ మాతృ దినోత్సవం'**



పుట్టిన క్షణం నుంచి చివరి శ్వాస వరకు మన కోసం నిస్వార్థంగా బతికేది అమ్మే.! మన ఆకలి తీర్చడం కోసం తన ఆకలిని మరిచిపోయేది అమ్మే.! మన కళ్లలో నీళ్లు కనిపిస్తే గుండె పగిలిపోయేది అమ్మే.! ఈ ప్రపంచం మొత్తం మనల్ని వదిలేసినా..'నా బిడ్డ' అంటూ కౌగిలించుకునేది అమ్మే.! కాలాలు మారినా.. మనుషులు మారినా.. తల్లి ప్రేమ మాత్రం ఎప్పటికీ మారదు.! అమ్మ ఒడిలోనే మన మొదటి ప్రపంచం ఉంటుంది.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)







### ఆమె చెయ్యిపట్టే మన తొలి ధైర్యం.

ఆమె కన్నీళ్లోనే నిజమైన ప్రేమ ఉంటుంది.తన పిల్లల భవిష్యత్తు కోసం తన కలలను త్యాగం చేసే మహామనసే తల్లి.! అందుకే భారతీయ సంస్కృతి దేవుడికంటే ముందే 'మాతృదేవోభవ'ని తల్లిని ఆరాధించింది.! నేడు (మే–10, 2026) అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ప్రతి మనసూ అమ్మ జ్ఞాపకాలతో తడిసి ముద్దవుతోంది.అమ్మ అనే పదం పలికితేనే కళ్లలో నీళ్లు మెరుస్తాయి...ఆమె చేసిన త్యాగాలు గుర్తుకొస్తే గుండె భారమవుతుంది...తల్లి ప్రేమకు ప్రతిఫలం ఇవ్వలేం... కానీ ఆమెను గౌరవించడం మాత్రం మన కర్తవ్యం.

### మాతృమూర్తులందరికీ శిరసు వంచి వందనం చేయాల్సిన రోజు ఇది!

### అమెరికాలో ప్రారంభమై ప్రపంచాన్ని కదిలించిన మాతృదినోత్సవం!

మాతృ దినోత్సవ మూలాలు ప్రాచీన గ్రీకు, రోమన్ సంస్కృతులలో కనిపించినప్పటికీ, ఆధునిక మాతృ దినోత్సవానికి పునాదులు అమెరికాలో పడ్డాయి. సామాజిక కార్యకర్త ఆన్ రీవ్స్ జార్విస్ ఆశయాలను కొనసాగిస్తూ ఆమె కుమార్తె అన్నా జార్విస్ చేసిన ఉద్యమ ఫలితంగా 1914లో అమెరికా అధ్యక్షుడు వుడ్‌రో విల్సన్ మే నెల రెండో ఆదివారాన్ని మాతృ దినోత్సవంగా ప్రకటించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు ఈ రోజును తల్లికి అంకితం చేస్తూ ప్రత్యేకంగా జరుపుకుంటున్నాయి.

### చరిత్ర చెబుతోంది... ప్రతి మహానుభావుడి వెనుక ఒక తల్లి ఉందని!

'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ'యని రామాయణం చెబుతుంది. కౌసల్య మార్గదర్శకత్వంలో శ్రీరాముడు, జిజాబాయి ప్రేరణతో ఛత్రపతి శివాజీ, భువనేశ్వరీ దేవి ఆశీస్సులతో స్వామి వివేకానందులు మహనీయులుగా ఎదిగారు. ఒక బిడ్డను గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దే తొలి గురువు తల్లే. మన దేశాన్ని 'భారతమాత', భాషను 'తెలుగు తల్లి', ప్రకృతిని 'ప్రకృతి మాత'గా పూజించడం కూడా తల్లి స్థానం ఎంత గొప్పదో తెలియజేస్తోంది.

### గృహిణి శ్రమకు వెలకట్టలేం.. 'అన్‌పెయిడ్ కేర్ వర్క్'గా ప్రపంచ గుర్తింపు!

ఐక్యరాజ్యసమితి నివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా మహిళలు చేసే పనుల్లో అత్యధిక భాగం 'అన్‌పెయిడ్ కేర్ వర్క్' కిందకు వస్తుంది. వంట చేయడం, ఇంటి నిర్వహణ, పిల్లల సంరక్షణ, కుటుంబ బాధ్యతలు చూసుకోవడం వంటి సేవలకు ఆర్థిక విలువ కట్టలేమని నిపుణులు చెబుతున్నారు. ఒక తల్లి చేసే పనులను జీడీపీలో లెక్కిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోతాయని విశ్లేషణలు వెల్లడిస్తున్నాయి. అయినా తల్లి మాత్రం ఎప్పుడూ ప్రతిఫలం ఆశించదు... పిల్లల నవ్వే తన సంపాదనగా భావిస్తుంది.

### శాస్త్రం కూడా చెబుతోంది... తల్లి భావోద్వేగాలే శిశువు భవిష్యత్తు!

శిశువు గర్భంలో ఉన్నప్పటి నుంచి తల్లి మానసిక స్థితి శిశువు మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపుతుందని 'ఎపిజెనెటిక్స్' వంటి శాస్త్రాలు నిరూపించాయి. తల్లి ప్రేమ, ఆప్యాయత, మానసిక ధైర్యం పిల్లల వ్యక్తిత్వ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయి. కరోనా వంటి విపత్కర కాలాల్లో ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సులుగా సేవలు అందిస్తూనే ఇళ్లలో కుటుంబ సభ్యులను కాపాడినవారూ తల్లులే.

### మారుతున్న కాలంలో మరువబడుతున్న తల్లులు!

సాంకేతిక యుగంలో మనుషుల మధ్య దూరాలు తగ్గినా... మనసుల మధ్య దూరాలు పెరుగుతున్నాయి. అణుకుటుంబాల సంస్కృతి పెరుగుతున్న కొద్దీ వృద్ధాశ్రమాల సంఖ్య కూడా పెరుగుతోంది. ఒకప్పుడు పిల్లల కోసం జీవితాన్ని అర్పించిన తల్లులు... ఇప్పుడు వృద్ధాప్యంలో ఒంటరితనంతో కన్నీళ్లు మున్నీరవుతున్నారు. మాతృ దినోత్సవం అంటే సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టడం కాదు... వృద్ధాప్యంలో ఉన్న తల్లితో కాసేపు కూర్చొని మాట్లాడటం, ఆమె బాధను వినడం, ప్రేమగా ఆదరించడం.

### తల్లి నవ్వితేనే ఆ ఇల్లు స్వర్గం!

ప్రస్తుతం 47 శాతం మంది తల్లులు ఉద్యోగ బాధ్యతలతో పాటు ఇంటి పనులు కూడా సమర్థంగా నిర్వహిస్తున్నారు. వారికి సామాజిక, ఆర్థిక భద్రత కల్పించడం ప్రతి కుటుంబం, సమాజం బాధ్యత. అమ్మ అంటే అంతులేని అనురాగం... ఎన్నటికీ తీరని ఋణం... మాతృ దినోత్సవం ఒక రోజు వేడుక కాదు, అది జీవితాంతం కొనసాగాల్సిన కృతజ్ఞతా యజ్ఞం. ప్రతి తల్లి ముఖంలో చిరునవ్వు కనిపించినప్పుడే ఆ సమాజం సుభిక్షంగా ఉంటుంది. మాతృమూర్తులందరికీ వందనం చేయడం అంటే సాక్షాత్తూ సృష్టికర్తకు నమస్కరించడమే.!!

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI









# షేర్‌కా బేటా షేర్!

## తండ్రి అడుగుజాడల్లో తనయుడు

### అమీరోంకో హటావో.. గరీబోంకో బిఠావో..

**నమ్మినోళ్లకు..న్యాయం చేస్తున్న జువ్వాడి నర్సింగరావు**

**నియోజకవర్గ ఇంఛార్జిగా 'కోరుట్ల-మెట్‌పల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేసిన 'జువ్వాడి నర్సింగరావు'**

**పల్లెల్లో సర్పంచ్ గెలుపే లక్ష్యంగా సుడిగాలి పర్యటనలు**

**రాష్ట్ర రాజకీయ-ప్రభుత్వ పెద్దలతో సన్నిహిత సంబంధాలు**

**'అనధికార ఎమ్మెల్యే' స్థాయిలో అభివృద్ధికి 'నిధుల వరద'**

**'జువ్వాడి' అంటేనే 'ఒక విశ్వాసం..ఒక బ్రాండ్'**

**అధికారిక ఎమ్మెల్యే కాకపోయినా.. 'పవర్ స్టీరింగ్' జువ్వాడి చేతిలోనే**

**ప్రస్తుతం.. రాష్ట్ర 'వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్'గా నియామకం!**





**రాష్ట్ర రాజకీయ పెద్దలతో సత్సం బంధాలు.. కోరుట్ల నియోజక వర్గంలో సుడిగాలి పర్యటనలు.. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించే తీరు.. 'జువ్వాడి అంటే వెన్నంటి ఉండే అండ.. నమ్ముకు న్నోడికి.. న్యాయం' చేసే వ్యక్తిత్వం ఆయనది.! కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జిగా సమర్థవంతమైన నాయకత్వ బాధ్యతలు నెరవేర్చి 'కోరుట్ల-మెట్‌పల్లి' మున్సిపాలి టీలపై జెండాను రెపరెలాడిం చారు. ఆ-రెండు మున్సిపాలి టీలు నా రెండు కండ్లు వంటి వని.. వాటి అభివృద్ధికోసమే క్రమం తప్పకుండా 'ప్రభుత్వ పెద్దలను' కలుస్తూ పుష్కలంగా నిధులు మంజూరు చేయిస్తున్నా నంటారు. ఆయన 'హార్డ్ వర్క్'ను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. టి-పిసిసి ప్రెసిడెంట్ మహేష్ గౌడ్,ఇతర మంత్రివర్గం 'జువ్వా డి'ని మొదటిసారి ఏర్పాటు చేసిన 'వెలమ సంక్షేమ కార్పో రేషన్ ఛైర్మన్'గా నియామకం చేయడంతో ఆయన బాధ్యత లను ఒక్కసారిగా విస్తరించిన ట్లైంది.. అందుకే అతన్ని తండ్రి రత్నాకర్ రావు' తనయుడు గా..'షేర్ కా బేటా షేర్' హోతా యి'నా అని ముచ్చటించుకుం టున్నారు!**

– నేటి సాక్షి, కోరుట్ల
(రాధారపు నర్సయ్య)

**రాజకీయాల్లో గెలుపు ఒక్కటే శక్తికాదు.. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడమే అసలైన నాయకత్వం.! అదే బాటలో ముందుకెళ్తున్నారు జువ్వాడి నర్సింగరావు.! తండ్రి 'జువ్వాడి రత్నాకర్ రావు' సంపాదించిన ప్రజాభిమానాన్ని... నమ్మకాన్ని.. రాజకీయ వారసత్వాన్ని...సగర్వంగా నిలబెడుతూన ప్రజలకు మరింత చేరువ చేస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు.!**

### రాష్ట్ర రాజకీయ పెద్దలతో సన్నిహిత బంధాలు.!

రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన జువ్వాడి రత్నాకర్ రావు ద్వారా ఏర్పడిన రాజకీయ పరిచయాలను జువ్వాడి నర్సింగరావు మరింత విస్తరించుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సత్సంబంధాలు కొనసాగిస్తూనే రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ముఖ్యనేతలతో స్నేహపూర్వక అనుబంధాలను పెంపొందించుకుంటున్నారు. ఈ రాజకీయ సాన్నిహిత్యం కారణంగా నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలోనూ నర్సింగరావు ఇమేజ్ క్రమంగా బలపడుతోంది. అధికార వర్గాల్లోనూ ఆయన మాటకు ప్రాధాన్యం పెరుగుతోందనే చర్చ సాగుతోంది..!

### 'జువ్వాడి' అంటేనే విశ్వాసం... ఒక బ్రాండ్!

జగిత్యాల జిల్లా రాజకీయాల్లో 'జువ్వాడి' అనే పేరు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. దివంగత జువ్వాడి రత్నాకర్ రావు ఐదు దశాబ్దాల పాటు రాష్ట్ర రాజకీయాల్లో ధృవతారలా వెలుగొందారు. ప్రజాసేవ, నిజాయితీ, అందుబాటు అనే విలువలతో ఆయన సంపాదించిన గౌరవాన్ని ఇప్పుడు జువ్వాడి నర్సింగరావు ముందుకు తీసుకెళ్తున్నారు. తాను ఓ ఎమ్మెల్యే'గా అధికారంలో లేకున్నా నియోజకవర్గంలో నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నారు. అధికార, రాజకీయ, వ్యాపార వర్గాల్లో తనదైన ముద్ర వేస్తుండగా... ఆయనకు రాముడికి లక్ష్మణుడిలా జువ్వాడి కృష్ణారావు అండగా నిలుస్తున్నారు. స్థానికంగా 'ట్రబుల్ షూటర్'గా పేరుపొందిన కృష్ణారావు ప్రజలకు ఆశాదీపంలా మారారని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

### 'పవర్ స్టీరింగ్' జువ్వాడి చేతిలోనే!

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత కోరుట్ల నియోజకవర్గ రాజకీయాల్లో జువ్వాడి బ్రదర్స్ ప్రభావం మరింత పెరిగింది. తాను ఎమ్మెల్యేగా గెలవకపోయినా ప్రజల్లోనే మమేకమై ఉంటూ కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీలు, కోరుట్ల, మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్, బీఎస్పీ, ఇతర పార్టీల నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తూ పార్టీలో కొత్త ఊపు తీసుకొచ్చారు. కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు క్రమంగా కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో నియోజకవర్గ రాజకీయ సమీకరణాలు మారిపోయాయి.

### కలుపుగోలుతనం... రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు

కోరుట్ల ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డ ఇతర నాయకులతో కూడా కలుపుగోలుగా వ్యవహరించడం నర్సింగరావు ప్రత్యేకతగా చెప్పుకుంటున్నారు. పార్టీ అంతర్గత విభేదాలకు దూరంగా ఉంటూ అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఆయన కృషిని గుర్తించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### అధికార యంత్రాంగంపై పట్టుతో..

రాజకీయంగా పట్టు సాధిస్తూనే అధికార యంత్రాంగంపై కూడా జువ్వాడి నర్సింగరావు తనదైన ప్రభావాన్ని చూపిస్తున్నారని స్థానికంగా చర్చ సాగుతోంది. జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులతో నిరంతరం టచ్‌లో ఉంటూ ప్రజల పనులు చేయిస్తున్నారనే అభిప్రాయం ఉంది. 'సర్సింగన్న'కు చెబితే పని అయిపోతుందన్న నమ్మకం ప్రజల్లో పెరిగింది. అనారోగ్యం, ప్రమాదాలు, మరణాలు వంటి క్లిష్ట సమయంలో 'నేను విన్నాను – నేనున్నాను' అంటూ బాధిత కుటుంబాలను పరామర్శించడం ఆయనకు మరింత ప్రజాదరణ తెచ్చిపెడుతోంది.

### ప్రత్యర్థులతో కుస్తీ... ప్రజల్లో మరింత చర్చ!

తమ పార్టీ కార్యకర్తలతో ఎంత స్నేహంగా ఉంటారో... ప్రత్యర్థి ఎమ్మెల్యేతో అంతే స్థాయిలో రాజకీయ పోరాటం చేస్తున్నారు జువ్వాడి నర్సింగరావు. నియోజకవర్గంలో తానే ఎమ్మెల్యే అన్నట్టుగా పర్యటిస్తూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. అధికారిక హోదా లేకపోయినా... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో 'అనధికార ఎమ్మెల్యే'గా కోరుట్ల రాజకీయాల్లో కేంద్రబిందువుగా మారారనే చర్చ ఇప్పుడు నియోజకవర్గమంతా వినిపిస్తోంది.

### నియోజకవర్గానికి..నిధుల వరద

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.6.40 కోట్లు, ఏండ్లుగా ఎదురుచూస్తున్న కొండ్రికర్ల బ్రిడ్జికి రూ.6.80 కోట్లు, రెండు మున్సిపాలిటీలకు ఒక్కో దానికి రూ.18.70 కోట్లు,ఎస్డిఎఫ్ కింద రూ.10 కోట్లు, మల్లాపూర్ బ్రిడ్జికి రూ.2 కోట్లు,ఈజిఎస్ కింద రూ.5 కోట్లు సిసి-రోడ్లు నిర్మించేందుకు..ఎస్సీ-సబ్ ప్లాన్ కింద రూ.10 కోట్లు,వెల్లుల్ల మహాలక్ష్మీ గుడి సిసిరోడ్డు కోసం 60 లక్షలు, వేంపేట శివాలయం వద్ద నిర్మాణానికి రూ 40 లక్షలు వెచ్చించి 30 ఏళ్ల బురద కష్టాలను తొలగించారు.మరీ ముఖ్యంగా గూడు లేని నిరుపేదలకు 3000 'ఇందిరమ్మ' ఇండ్లను మంజూరు చేయించి వారి కండ్లలో ఆనందాన్ని నింపారు.ప్రస్తుతం..'వెలమ సంక్షేమ కార్పోరేషన్ ఛైర్మన్'గా నియామకం కావడంతో ఆ వర్గం అభివృద్ధికి పాటుపడతానని 'జువ్వాడి నర్సింగరావు'....'నేటి సాక్షి'తో తన మనసులో మాట చెప్పారు ఆయన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

